# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 03-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:87 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఢిల్లీలో కరోనా కలకలం

దేశ రాజధాని ఢిల్లీలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. ఇదివరకే పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 22 ఏళ్ల యువతి కొవిడ్ బారిన పడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. గత పది రోజుల్లో ఇది మూడవ కరోనా సంబంధిత మరణం కావడం గమనార్హం. ఈ ఘటనతో నగరంలో కొవిడ్ కేసుల పెరుగుదలపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## అనగనగా కథ...

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో, అక్కినేని నాగార్జున, ధనుష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘కుబేర’. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, చిత్ర యూనిట్ తాజాగా ‘అనగనగా కథ’ అనే పాటను విడుదల చేసింది. ఈ పాట సినిమాలోని కీలక పాత్రలైన నాగార్జున, ధనుష్‌ల చుట్టూ అల్లుకున్నట్లు తెలుస్తోంది.

## పోలీసుల విధులకు ఆటంకాలు
# కలిగించవద్దు

- గంజాయి బ్యాచ్ ఇంటికి జగన్ వెళుతున్నారు: అనిత
- తెనాలి ఘటనకు రాజకీయ రంగు పులుముతున్నారన్న అనిత
- రాజకీయ లబ్ది కోసం జగన్ యత్నిస్తున్నారని మండిపాటు
- పోలీసుల విధులకు ఆటంకాలు కలిగించవద్దని సూచన

2



## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు
# తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని



2

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. 2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో నేటితో రాష్ట్రం ఏర్పడి 11 యేళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

- ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- రాష్ట్రం ఏర్పడి 11 యేళ్లు పూర్తి
- తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది
- ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు

## తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్
# అణచివేసింది

- తెలంగాణ జీడీపీతో పోలిస్తే తక్కువ ఉన్నా..
- తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రత్యేక లది రాష్ట్రం ఇచ్చారని వ్యాఖ్య
- కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలన నిరంకుశంగా సాగిందన్న ఈటల
- అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు
- రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా



2

జూన్2,(నిజం చెప్పుతాం) ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణ జీడీపీ, తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ, ఏపీ అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే, తెలంగాణ మాత్రం వెలవెలబోతోందని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ‘పెద్దన్న’ అంటూ ప్రశంసించి, రాష్ట్రానికి తిరిగి వచ్చిన తర్వాత విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు.సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని, చివరికి తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.



2



## రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే
# ప్రభుత్వ లక్ష్యం...

## - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్న ముఖ్యమంత్రి
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమన్న రేవంత్
- ప్రజల ఆకాంక్షలే మా అజెండా.. వ్యవస్థల ప్రక్షాళనే ధ్యేయం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్2,(నిజం చెప్పుతాం)**

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు. ఈరోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.




## అమెరికా డాలస్‌లో తెలంగాణ
# ఆవిర్భావ వేడుకలు

- నాలుగు కోట్ల మంది ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చారు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒంటిరి పోరాటం చేశారని, ఎన్నో అవమానాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికాలోని డాలస్ నగరంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను మహాత్ముడి స్ఫూర్తితో కేసీఆర్ నెరవేర్చారని కొనియాడారు. 2023 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, తెలంగాణ ప్రజల పట్ల తమ ప్రేమ ఏమాత్రం తగ్గలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అదే పట్టుదలతో, స్ఫూర్తితో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

## కాళేశ్వరం విచారణ: కేసీఆర్
# హాజరు తేదీలో మార్పు..

- కాళేశ్వరం కమిషన్ ముందు కేసీఆర్ విచారణ అంశం
- జూన్ 5కు బదులుగా జూన్ 11న హాజరుకానున్న కేసీఆర్
- - జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్
- కేసీఆర్ విజ్ఞప్తి మేరకు తేదీని మార్చిన కమిషన్



2



2

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
# ఆధ్వర్యంలో తేనీటి విందు

- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు
- - తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- - గవర్నర్ తేనీటి విందుకు సీఎం రేవంత్ రెడ్డి, మిస్ వరల్డ్ సుందరీమణులు
- పాల్గొన్న నిర్మాత దిల్‌రాజు దంపతులు
- ప్రత్యేక ఆకర్షణగా మిస్‌వరల్డ్ సుచాత, రన్నరప్‌లు

## బీఆర్ఎస్, బీజేపీ కలిసి
# నడుస్తున్నాయి..

- గతంలో తాము చెబితే ఇరు పార్టీల నేతలు కొట్టిపారేశారన్న మంత్రి
- కవిత ప్రకటనపై బీఆర్ఎస్, బీజేపీ స్పందించాలని మంత్రి డిమాండ్
- కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులపై విమర్శలు తగవని వ్యాఖ్య
- జై తెలంగాణ’ నినాదం ప్రజలందరి సొత్తు, ఏ పార్టీకి పేటెంట్ లేదన్న మంత్రి



2

బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్న తమ వాదన నిజమని కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలతో రుజువైందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో ఇదే అంశాన్ని తాము ప్రస్తావిస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పెద్దఎత్తున హడావుడి చేశారని, ఇప్పుడు కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ రెండు పార్టీల నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం

బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్న తమ వాదన నిజమని కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలతో రుజువైందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో ఇదే అంశాన్ని తాము ప్రస్తావిస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పెద్దఎత్తున హడావుడి చేశారని, ఇప్పుడు కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ రెండు పార్టీల నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక అంశాలపై స్పందించారు. "బీఆర్ఎస్, బీజేపీ కలిసి ముందుకు సాగుతున్నాయని కవిత స్పష్టంగా చెప్పారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా బయటపెట్టారు. దీనిపై ఆ రెండు పార్టీల నేతలు ఏం సమాధానం చెబుతారు?" అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు.అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దర్యాప్తు కమిషన్ అని, అటువంటి కమిషన్‌ను రాజకీయ కోణంలో విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కమిషన్ తన పని తాను చేసుకుపోతుందని, దానిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు.'జై తెలంగాణ' నినాదం గురించి మాట్లాడుతూ, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి నినాదమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నినాదంపై ఎవరూ పేటెంట్ హక్కులు తీసుకోలేదని, ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే పరిమితమైన నినాదం కాదని ఆయన తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన నినాదమని, దాన్ని సంకుచిత రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు.

# కాళేశ్వరం విచారణ: కేసీఆర్ హాజరు తేదీలో మార్పు..

కాళేశ్వరం ప్రాజెక్టు అంశాలపై విచారణ జరుపుతున్న జ్యుడీషియల్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే తేదీలో మార్పు చోటు చేసుకుంది. ఆయన చేసిన అభ్యర్థన మేరకు కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్, విచారణలో భాగంగా కేసీఆర్ ను హాజరు కావాలని గతంలో ఆదేశించింది. ఈ మేరకు తొలుత జూన్ 5వ తేదీని ఖరారు చేసింది. అయితే, ఆ తేదీన హాజరు కాలేనని, వేరే తేదీని కేటాయించాలని కేసీఆర్ కమిషన్‌ను కోరారు.కేసీఆర్ చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన కాళేశ్వరం కమిషన్, విచారణ తేదీని మార్పు చేసింది. జూన్ 5వ తేదీకి బదులుగా జూన్ 11వ తేదీన కమిషన్ ముందు హాజరుకావాలని సూచించింది. దీంతో కేసీఆర్ జూన్ 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరై కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణ జీడీపీతో పోలిస్తే తక్కువ ఉన్నా.. ఆంధ్రప్రదేశ్

అద్భుతంగా అభివృద్ధి చెందుతోంది: ఈటల రాజేందర్సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని, చివరికి తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావం కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన నివాళులర్పించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని రాజకీయ పక్షాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేశాయని ఈటల గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో బీజేపీ అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందించిందని తెలిపారు. అయితే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాటు నిరంకుశ పాలన సాగించారని విమర్శించారు.అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, బీఆర్ఎస్ పార్టీపై నెపం మోపి కాంగ్రెస్ తప్పించుకోవాలని చూస్తోందని ఈటల ఆరోపించారు.తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కల్లలు చేశాయని ఈటల విమర్శించారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణను గట్టెక్కించడం తమతోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుతో తాను ఎందుకు కలుస్తానని ప్రశ్నించిన ఈటల, రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందా? అని ప్రశ్నించారు.

# గంజాయి బ్యాచ్ ఇంటికి జగన్ వెళుతున్నారు: అనిత

రాజకీయ ప్రయోజనాల కోసం తెనాలి ఘటనకు కులం, మతం రంగు పులుముతున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. విజయవాడ సత్యనారాయణపురం మోడల్ పోలీస్ స్టేషన్‌ను డీజీపీతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు..తెనాలి ఘటనకు సంబంధించిన యువకులపై పలు కేసులు ఉన్నాయని, పోలీసులపైనే వారు చేయి చేసుకున్నారని డీజీపీ వెల్లడించారని అనిత గుర్తు చేశారు. అలాంటి గంజాయి బ్యాచ్ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళుతున్నారని... ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి, కులమతాలను రెచ్చగొట్టడానికేనని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి జరిగితే, తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ సమర్థించుకున్నారని గుర్తుచేశారు.వైసీపీ హయాంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై కొట్టినా, రాజమండ్రిలో ఇసుక మాఫియాపై మాట్లాడిన వరప్రసాద్‌కు పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసినా ఆనాడు జగన్ ఎందుకు స్పందించలేదని, వారి ఇళ్లకు వెళ్లి ఎందుకు పరామర్శించలేదని అనిత నిలదీశారు. పులివెందులలో మహిళ హత్యకు గురైనప్పుడు తాము వెళితే కేసు పెట్టారని అన్నారు. తమ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవని, పోలీసులను స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలని ఆమె స్పష్టం చేశారు. పోలీసుల విధులకు ఆటంకాలు కలిగించవద్దని సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో తేనీటి విందు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తాజా ప్రపంచ సుందరి ఓపల్ సుచాత నేతృత్వంలోని సుందరీమణుల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గవర్నర్ ఇచ్చిన ఈ తేనీటి విందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ సహా పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారుల కలయికతో రాజ్‌భవన్ ప్రాంగణం సందడిగా మారింది.ఈ వేడుకలో సినీ నిర్మాత దిల్ రాజు దంపతులతో పాటు అంతర్జాతీయ అందాల పోటీల్లో విజేతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇటీవల మిస్‌వరల్డ్‌గా కిరీటం గెలుచుకున్న థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత, మొదటి రన్నరప్ ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజే, రెండో రన్నరప్ పోలాండ్‌కు చెందిన మయా క్లైడా, మూడో రన్నరప్ మార్టినిక్‌కు చెందిన ఆరేలి జోచిమ్ ఈ విందులో పాల్గొన్నారు. వీరంతా రాజ్‌భవన్‌ను సందర్శించి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని

ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం విషెస్ తెలియజేస్తూ పోస్టులు పెట్టారు. తాజాగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు! ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని నేను కోరుకుంటున్నాను" అని రాష్ట్రపతి ట్వీట్ చేశారు. మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు."తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. జాతీయ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్దంలో రాష్ట్ర ప్రజల 'జీవన సౌలభ్యాన్ని' పెంచడానికి ఎన్‌డీఏ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రజలను ఆ దేవుడు విజయం, శ్రేయస్సును ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని మోదీ ట్వీట్ చేశారు.

# ప్రజల ఆకాంక్షలే మా అజెండా..

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం. త్వరలోనే క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని కూడా తీసుకురాబోతున్నాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై ఎలాంటి వివాదాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే 'భూభారతి' కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టిఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఇందుకోసం రూ.200 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి అన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. "వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**- 9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
**- పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా**
**- ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ**
**- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు**
**- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన**
**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం**

ఖమ్మం : పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలిపారుడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ -2047 విజన్ పాలసీ రూపొందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్,



క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు. మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు..రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు. పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు

# ఘనంగా తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







డిండి జూన్ 02 నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తావద్ద తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిండిమండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు జాతీయ జెండాను మరియు బి ఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, డిండి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మహమ్మద్ రషీద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బలుముల తిరుపతయ్య, పున్న లింగమయ్య, ఎస్ ఎస్ కె పీర్ మొహమ్మద్, లక్ష్మయ్య, గద్దర్ శీను, సీమర్ల మల్లయ్య యాదవ్, గుర్రం సురేష్, మహమ్మద్ జహంగీర్, ఖలీల్, ఐలేష్ చారి, గొడుగు శ్రీశైలం, జయవర్ధన్, రామస్వామి, కటికర్లకరుణాకర్, అన్వర్, జంతుక రేణయ్య, రామచంద్రం, గొడుగు రాజు, నర్సోజీ, ఒగ్గు హరీష్, దేవేందర్, మందుల సైదులు, నూకం సైదులు, తదితరులు పాల్గొన్నారు.



**డిండి జూన్ 02, నిజంచెపుతాం** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడుమండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. పి. వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. పి వెంకన్న మాట్లాడుతూ:"తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాల ఫలితంగా ఏర్పడింది. ఉద్యమకారుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి, న్యాయం, సమానత్వం ఆధారంగా ముందుకు సాగుతోంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, శివాజీ, అజయ్ పొలం సురేష్ వెంకటయ్య రామస్వామి మరియు ఇందిరక్రాంతి పథకం ఉద్యోగస్తులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పాల్గొన్నారు.

**ఆలేరు జూన్ 2 (నిజం చెపుతాం)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ దగ్గర సోమవారం నాడు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్,బి.ఆర్.ఎస్ సెక్రటరీ జనరల్ కుండే సంపత్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్,మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ,మాజీ సర్పంచ్ చింతకింది మురళి,మాజీ కౌన్సిలర్లు బేతి రాములురాయపురం నర్సింహులు,సీసా రాజేష్ గౌడ్,మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ లు పత్తి వెంకటేష్,పాశికంటి శ్రీనివాస్,బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ గుప్తా,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బింగి రవి,కర్రే అశోక్,దయ్యాల సంపత్,కూతటి అంజన్,దుర్గేష్,ఎండీ ఫయాజ్, ఆలేటి బాలకిషన్, కటకం బాలరాజు,బింగి సత్యనారాయణ,సీసా ప్రవీణ్,చీమ్మి శివమల్లు,టీంకు,కాసులబాద శశిప్రితం(బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరు జూన్ 2 (నిజం చెపుతాం)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో,ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,ఆలేరు మార్కట్ కమిటీ కార్యాలయం లో పాల్గొని తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పద్మ శ్రీ అవార్డు అందుకున్నా ఆసు యంత్రం మల్లేష్ కు గద్దర్ అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**తుర్కపల్లి,జూన్ 02 (నిజంచెపుతాం) :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల తాషిల్దార్ కార్యాలయం లో దేశ్య నాయక్,ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇంచార్జి)వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇంచార్జి )మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఉద్యమకారుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని,రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి, న్యాయం, సమానత్వం ఆధారంగా ముందుకు సాగుతోంది," అని పేర్కొన్నారుఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట,జూన్2(నిజంచెపుతాం)**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని సోమవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్. వెంకట్రావ్( ఐఏఎస్) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ రాష్ట్రము సుబిక్షముగా ఉండాలని అర్చకులు, వేదపండితులచే జాతీయ పతాకమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దశాబ్దాలుగా సాగిన తెలంగాణ ఉద్యమములో ఎంతో మంది అమరుల త్యాగఫలితమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమని ఈ సందర్భంగా అమరులను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము తదుపరి అన్ని దేవాలయములు అభివృద్ధి గావించబడుతున్నాయని,ప్రభుత్వము ఇంకా ఎన్నో కార్యక్రమములు చేపట్టనుందని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానము కూడా మరిన్ని సదుపాయాలు కల్పించవలసి ఉందని, సిబ్బంది అందరూ సమన్వయముతో అంకిత భావముతో పనిచేసి దేవస్థాన అభివృద్ధికి పాటు పడవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహ మూర్తి,ప్రధాన అర్చకులు,దేవస్థాన అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

**రాజపేట,జూన్ 2(నిజంచెపుతాం)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం రాజపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కలను సాకారం చేయడానికి పుట్టినటువంటి కారణజన్ముడు తెలంగాణ గాంధీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆంధ్ర పాలకుల చేతిలో బందిఐ తెలంగాణ సొమ్మును దొంగ దోపిడి చేస్తూ నీళ్లు నియమాకాలు నిధులు అక్రమంగా తెలంగాణ సొమ్మును ఆంధ్రకు తరలిస్తూ తెలంగాణను ఎడారిగా మార్చినటువంటి ఆంధ్ర పాలకుల చేత బంది అయిన తెలంగాణని 13 సంవత్సరాలు ఉద్యమాన్ని ఉ ధ్రృతలు ఊహించి ఎంతోమంది అమరుల త్యాగఫలంతో కేసీఆర్ ఆమరణ దీక్ష ఫలమే ఈరోజు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,చింతలపూరి వెంకటరామిరెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డ, జలసాధన సమితి అధ్యక్షులు జశ్వంత్,బిళ్ళకుదురు రాజు,సందిల వెంకటేష్, కూతురు లింగం,చింతల దాసు, బొంగోని ఉప్పులయ్య, వరుణ్ రమేష్, రవి, కనకయ్య చంద్రయ్య,రాజయ్య, తదితరులుపాల్గొన్నారు.

**ఆలేరు జూన్ 2 (నిజం చెపుతాం)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన (తేది:02-06-2025 నుండి తేది:10-09-2025 వరకు) 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ 100 రోజుల ప్రణాళిక అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించి బస్ స్టాండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.జగన్ మోహన్,మున్సిపల్ కార్యాలయా సిబ్బంది మరియు మెప్మా రీసోర్స్ పర్సన్స్ పాల్గొనడం జరిగింది

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సభను విజయవంతం చేయాలి

### - తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

తుర్కపల్లి, జూన్ 02(నిజం చెపుతాం) :ఈనెల 6 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజక వర్గానికి 1500 కోట్ల రూపాయల నిధులతో ప్రారంభించనున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసేందుకు తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామం వద్ద నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బారి బహిరంగ సభకు వెళదిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదినోత్సవం సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత



ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో చేయలేని పనులను ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో 15 నెలల్లోనే చేసి చూపించిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవరుప్పల మల్లేశం,ధ్యాన బోయిన బొందయ్య,ధ్యాన బోయిన మల్లేశం,జేరిపోతుల చంద్రయ్య,ధ్యానబోయిన పోచయ్య,ప్రవీణ్,బలరాం తదితరులు ఉన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

తుర్కపల్లి, జూన్ 02(నిజం చెపుతాం) :గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలు భూ భారతితో పరిష్కారం అవుతాయని, గ్రామాల్లో నిర్వహించే సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి తాషిల్దార్ దేశ్య నాయక్ కోరారు. ఈ నెల 3వ తారీ కు నుండి 20 వరకు కొత్త భూ భారతి చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం షెడ్యూల్ ప్రకారం 3న నాగాయపల్లి, గోపాల్ పురం, 4న కొండాపూర్, శ్రీనివాసపురం, 5న వాసాలమర్రి, తిర్మలాపురం, 9న మాదాపూర్, చిన్న లక్ష్మ పురం, 10న తుర్కపల్లి, మల్కాపురం, 11న దత్తాయపల్లి, కోమటికుంట, వెంకటాపురం, 12న ఇబ్రహీం పురం, కొనాపురం, 13 వేల్పుపల్లి, ధర్మారం, 16 రుస్తాపురం, 17 గంధమల్ల, 18 వీరారెడ్డి పల్లి, 19 ముల్కలపల్లి, 20 పల్లెపహాడ్లో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా తిరిగి గ్రామ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఆలేరు జూన్ 2 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవార నాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణీ చేశారు. ఆ క్రమంలో ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సుమయ్య (542 మార్కులు) నసియా జబీన్(535) లు కార్యక్రమ ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు,అడిషనల్ కలెక్టర్లు జి.వీరారెడ్డి,ఏ.భాస్కర రావు,జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ చేతులమీదుగా సైకిళ్ల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఉపాధ్యాయులు



డాక్టర్ పోరెడ్డి రంగయ్య, పరమేశ్వర రావు,మేఘరాజు విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుంకె ప్రసాద్

యాదగిరిగుట్ట,జూన్2(నిజంచెపుతాం)ఈనెల 6న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజక వర్గానికిరూ.15 వందల కోట్ల రూపాయల నిధులతో ప్రారంభించనున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసేందుకు తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామం వద్ద నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,సామాజికవేత్త సుంకె



ప్రసాద్ సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో చేయలేని పనులను ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో 15 నెలల్లోనే చేసి చూపించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో మిస్ మేనేజ్మెంట్ చేస్తే ఊరుకోను

**- ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా పేద వాళ్లకు ఉపయోగపడే విదంగా ఖర్చు చేయాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు మే 02 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని అన్నారు ఇందిరమ్మ ఇల్లుల మంజూరులో, నిర్మాణంలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోనని అన్నారు. చీకటి మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన 21 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు... అనంతరం కొంపెల్లి గ్రామంలో భూమి పూజ చేసి ఆ గ్రామ లబ్ధిదారులకు కూడా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణ ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, ఇన్చార్జి ఎమ్మార్వో నరేష్, ఎంపీ ఓ స్వరూప రాణి, గృహ నిర్మాణ శాఖ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది

**- వ్యవసాయం బాగుండాలంటే మొదట నీరు ఉండాలి**

**- డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడానికి నీటిని తీసుకొస్తున్నాం**

**- మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండేలా సాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయం**

**- నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**- ప్రతిచోట తనిఖీలు నిర్వహించండి, నకిలీ విత్తనాల విషయంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దు**

**- విత్తన సంచుల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు జూన్ 02 (నిజం న్యూస్): మునుగోడు లోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను అందజేసారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని రైతుకు ఎంత చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు.. రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే విషయంలో తాను చొరవ తీసుకుని 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని అన్నారు... అటు శివన్న గూడెం రిజర్వాయర్ నుండి ఇటు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండించే విధంగా నీరందించటమే ప్రధాన ధ్యేయమన్నారు... నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వాళ్ళని సహించబోమన్నారు.. వాళ్ళ లైసెన్సులు రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు... నకిలీ విత్తనాల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అసలు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు... ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఉచితంగా నాణ్యమైన విత్తన సంచులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి లతో పాటు మునుగోడు వ్యవసాయ శాఖ ఏడిఏ వేణుగోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, మునుగోడు వ్యవసాయ అధికారి పద్మజ లతో పాటు రైతులు పాల్గొన్నారు...

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ జూన్ 2 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన చెవ్వ మల్లయ్య ముదిరాజ్ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతునికి సొంత ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకి సోమవారం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ యువకులు, ఏజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల పై ప్రమాదకరంగా వున్న గుంతలను వెంటనే పూడ్చాలి

**- రోడ్డు భద్రత ముఖ్యం, అన్ని రోడ్లు మోటారబుల్ కండిషన్స్ లో ఉండాలి**

**- గ్రామపంచాయతీ, అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల లొకేషన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి**

**- పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు జూన్ 02 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న రోడ్ల పనులపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న పనుల అభివృద్ధి, మంజూరైన పనులు ఏ దశలో ఉన్నాయి, రోడ్డు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయా లేదా.? పనులు చేపడుతున్న ఏజెన్సీలు సకాలంలో పూర్తి చేస్తున్నారా లేదా? పంచాయతీరాజ్ నుండి రోడ్లు మరియు భవనాల శాఖకు బదిలీ అయిన రోడ్ల వివరాలు... 3.75 మీటర్లు వెడల్పు ఉన్న 43 పంచాయతీరాజ్ రోడ్లను 5.5 మీటర్లుగా మార్చిన తరువాత వాటి స్టేటస్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భవనాల స్టేటస్ లాంటి మరికొన్ని విషయాలు ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం మనుగడలో ఉన్న పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసేలా ఏజెన్సీ లతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు... మంజూరై టెండర్ ప్రక్రియ లో ఉన్న పనులకు వెంటనే ఏజెన్సీలను సెలెక్ట్ చేసి పనులు మొదలు పెట్టాలన్నారు.. తక్షణమే చేయాల్సిన పనులకు సంబంధించి రోడ్లపై ఏర్పడిన గుంతలు చాలా ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని పూడ్చి ప్రతి రోడ్డు మోట్రబుల్ కండిషన్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు ... రోడ్డుకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ కు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి నిధులు మంజూరు చేయిస్తానని ఆ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు... నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పనులవారీగా సమీక్ష చేసి వాటి స్టేటస్ ని తెలుసుకున్నారు... ఈ సమీక్ష సమావేశంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# క్యాంపు కార్యాలయంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మునుగోడు జూన్ 02 నిజం న్యూస్) మునుగోడు మండల కేంద్రంలోని 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే ఈ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, పోలీసులు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముఖ్య నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరం అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలి.మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలినేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందిఅందరం కలిసి పని చేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంకేతాన్ని ప్రజలకు పంపించాలి నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడు. స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరుఈ క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించాము..ఈ క్యాంపు కార్యాలయం నాది కాదు మీది. నియోజకవర్గ ప్రజలది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవం





**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజున డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ...నూతన టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టిమంజుల వెంకటేశ్వర్లు,స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్,డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు,డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్,ఆసుపత్రి ఎండి.పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది సుకేష్,పసుపునూరి నాగభూషణం,పసుపు నూరి మనోహర్,గడ్డం సోము చంద్,డాక్టర్ మానవ్,డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి,మంచాల రిషికేష్ నూనె వెంకటేష్,అశోక్, భాస్కర్,మందడి ఉపేందర్ రెడ్డి,పలువురు తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి మండల టాపర్ జునైరా మహావీష్ కు సైకిల్ బహుమతిగా అందించి సత్కరించిన జిల్లా కలెక్టర్

**- హనుమంతరావు,శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి**

**- చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన విద్యార్థి జునైరా మహావిష్**



సంస్థాన్ నారాయణపురం,జూన్ 2,(నిజం చెపుతాం):మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోచదువుతున్న జునైరా మహావిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది.మండల టాపర్ గా నిలిచిన జునైరా మహావిష్ ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,తో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సైకిల్ ని బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు.మండల కేంద్రానికి చెందిన జునైరా మహావిష్ తండ్రి ఖాజా అమానొద్దీన్వృత్తిరీత్యా చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.అమానోద్దిన్ కు నలుగురు కుమార్తెలు.పెద్ద కూతురైన జునేరా మహావిష్ తల్లి మరణించడంతో తనకంటే చిన్నవారైన ముగ్గురు చెల్లెళ్ళకు తల్లిలేని లోటును తీర్చుకుంటూ,కష్టపడి చదువుకొని పదవ తరగతిలో 600,544 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది.మండల టాపర్ గా నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా సైకిల్ ని బహుమతి గా అందుకున్న విద్యార్థిని గ్రామస్తులు,కుటుంబ సభ్యులు అభినందించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గీత కార్మికులకు ప్రమాద బీమా పాలసీల బాండు పత్రాలు పంపిణీ

మోటకొండూరు: జూన్ 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీతా కార్మికులు 26 మందికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ప్రతినిధి నాతి శ్రీనివాస్,నాతి గణేష్ సహకారంతో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున కేంద్ర ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద బీమా పథకాన్ని వారికి చేయించడం జరిగింది. ఈ పథకంలో ఎలాంటి ప్రమాదాల సందర్భంగా ఆయిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక భరోసా కల్పించబడుతుంది. ఈ సందర్భంగా వారికి పాలసీ పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మోటకొండూరు మండల అధ్యక్షులు బొడిగ బిక్షపతి ముత్తిరెడ్డిగూడెం స్థానిక సొసైటీ అధ్యక్షులు గదగాని వెంకన్న గ్రామ మాజీ ఉ



పసర్పంచ్ కొమ్మ గాని ప్రభాకర్, గుణగంటి సంతోష్,బొడిగె కిష్టయ్య, బిక్షపతి,సుదర్శన్, సత్తయ్య,సోములు,కిషన్ మరియు గ్రామ గీత కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 02(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది ప్రాణ త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించింది కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని అన్నారు. ఆనాడు పార్లమెంటులో అసెంబ్లీలో సిపిఐ పార్టీ తెలంగాణ బలపరుస్తూ ఓటింగ్ లో పాల్గొన్నారు. రాష్ట్ర కేంద్ర సిపిఐ కమిటీలు తెలంగాణ కోసం మొట్ట మొదటి తీర్మానం చేశారని అన్నారు. కేసులు పెట్టి జైలుకు వెళ్ళినారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య,భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,సహాయ కార్యదర్శి చింతల మల్లేశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శాంతి వంశీ,జానీ,నాయకులు చింతల పెంటయ్య,బద్దం వెంకట్ రెడ్డి,కోట శంకర్, కదారి మల్లేశం,చోప్పరి సత్తయ్య,ఎస్కే షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన

**- యుకె ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకులు పల్లె నిశాంత్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,జూన్ 2,(నిజం చెపు తాం):లండన్ లో నిర్వహింస్తున్న బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ పురస్కరించుకొని కేటీఆర్ యొక్క విదేశి పర్యటనలో భాగంగా లండన్‌ను సందర్శించిన సందర్భంగా పల్లె నిశాంత్ రెడ్డి కలిశారు.వీరి వీరి మధ్య పలు చర్చలు జరిగాయి.దేశం,ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,గ్రామీణ ప్రాంతాల,యువతకు ఉద్యోగావకాశాలపై ఆయన కలలు,ఆలోచనలు ఎంతో ప్రేరణానిచ్చేలా ఉన్నాయి.తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన కృషి,ప్రత్యేకించి ఐటీ రంగంలో హైదరాబాదును గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చేందుకు చేసిన మార్గదర్శక పాత్ర గురించి ప్రత్యక్షంగా ఆయన నుంచే వినడం ఎంతో గర్వకారణంగా అనిపించింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు,ముఖ్యంగా ప్రవాస తెలంగాణ వాసుల పట్ల ఆయన చూపించిన ఆత్మీయత మరువలేనిది.టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి,పాలనలో ఆయన కలిగిన లోతైన




అవగాహన,భవిష్యత్తుపై ఆయనకు ఉన్న స్పష్టమైన దృక్పథం నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి.అయన విలువైన సమయాన్ని మాకోసం కేటాయించి,మమ్మల్ని హృదయపూర్వకంగా కలసినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఇటువంటి నాయకులు సమాజానికి నిజంగా అవసరం అనే భావన మరింత బలపడింది.అని పల్లె నిశాంతి రెడ్డి ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించాలి...





**-సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటిస్తే వరిలో చీడ పీడల ఉధృతి తగ్గించవచ్చని.**

**- భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి తెలిపారు.**

నేరేడుచర్ల జూన్, 2(నిజం చెపుతాం న్యూస్):అలాగే వరి పైరులో ఆశించు దోమ, కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్ళు యాజమాన్య పదత్తుల గురించి వివరించారు . వారి సంస్థ రూపొందించిన రైస్ క్లినిక్ యాప్ గురించి తెలిపారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని దర్శించర్ల రైతు వేదిక నందు దర్శించర్ల గ్రామ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు .అలాగే తక్కువ ఖర్చు తో అధిక దిగుబడి సాదించుటకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకోవాలని తెలిపారు అదేవిధంగా నేరుగా వితే వరి సాగులో యాజమాన్య పదత్తుల పై అవగవాన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. “పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి పెరుగుతుంది. తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చు” అన్నారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం, సమర్ధ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై వివరించారు. అలాగే కే .వి.కే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్చార్జి డి.నరేష్ రైతులకు భూసార పరీక్ష కి మట్టిని సేకరించి విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను గురించి వివరించారు .మండల వ్యవసాయ అధికారి ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించేలా రైతులు ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి, కే .వి.కే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్చార్జి డి.నరేష్ , , మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ , వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ , నిర్మల,సంధ్యా, స్నేహ,,ఇఫ్కో ప్రతినిధి శరత్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాతెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు

**- పశు వైద్యశాల కార్యాలయంలో పతవిష్కరణ చేసిన డాక్టర్ సత్యనారాయణ.**

నేరేడుచర్ల,జూన్ 2(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణ పశు వైద్యశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు జాతీయ పతావిష్కరణ చేసిన పశు వైద్యాధికారి కందుల సత్యనారాయణ ఈ కార్యక్రమంలో . పశు వైద్యశాల సిబ్బంది మొహమ్మద్ ఇస్మాయిల్ రైతులుశీను, వెంకన్న గజ్జల కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ, జూన్ 02( నిజం చెపుతాం ) ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్నేహలత మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థుల బలిదానాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని కోరుకున్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే వైద్య,విద్య రంగాలు అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరు చిత్తశు



ద్ధితో దేశం కోసం, రాష్ట్రం కోసం తమ వంతు కర్తవ్యం నిర్వర్తించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు దేశభక్తిని అలవర్చుటం ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు అందరు పాటుపడాలన్నారు. తెలంగాణ పలు రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ శక్తివంతమైన పర్యావరణ శక్తిని కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్. ఎస్. పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**- పట్టణ %డ%మండల పార్టీల ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల జూన్ 2 నిజం చెబుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండల %డ% పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారుతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు... పార్టీ, జాతీయ పతావిష్కరణ చేసిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సురేష్ బాబు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మండల పట్టణ ప్రధాన కార్యదర్శి లు మాజీ ఎంపీటీసీ లింగయ్య, సిహెచ్ సైదులు ఇంజమూరి రాములు, మాజీ కౌన్సిలర్ సాయిరాంమాజీ సర్పంచ్ కల్లూరు నాగరాజు,ఇనపాల పిచ్చిరెడ్డి , రామస్వామి, నవీన్,



రామ్ రెడ్డి, మరు శ్రీనివాస్, తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ అధ్యక్షులు ొణతం.నాగిరెడ్డి,మండల అధ్యక్షుడు చింతకుంట్ల. రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు పట్టణ ప్రబారి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కేసిరెడ్డి శోభారెడ్డి ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో యువత పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ముందున్నారు. తెలంగాణ సాధనలో ప్రాణాలను సైతం అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి లాంటి వారు ఒంటిమీద మంటల్లో కాలుతూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ స్వరాష్ట్ర సాధన ఎంత ముఖ్యమైనదో దేశమంతా తెలిసేలా చేశారు. అంతేకాకుండా ఆనాడు పార్లమెంట్ లో బిల్లు పెట్టడానికి సుష్మా స్వరాజ్ గారు కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణ స్వరాష్ట్ర అవశ్యకతను గుర్తు చేశారు తెలంగాణ ఏర్పాటుకు గాను భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని వారి పోరాటంలో చిరస్మరణీయం అందుకే ఆమెను తెలంగాణ చిన్నమ్మ అని పిలుచుకుంటూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,పార్థనబోయిన విజయ్ కుమార్



యాదవ్,జిల్లా నాయకులు తాళ్ల. నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, కాంపెల్లి. నారాయణ రెడ్డి, ఎడ్ల నాగమణి, బైరెడ్డి బక్కి రెడ్డి, అంబటి నాగేశ్వర్ రావు,ప్రధానకార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య,దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, కార్యదర్శులు, బుస్సా. విమల, పోలిశెట్టి కిరణ్,శక్తి కేంద్ర ఇంచార్జి బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆకుల జగతయ్య, నందిపాటి హిందూజ,సీనియర్ నాయకులు పారెపల్లి అశోక్, మెట్టు మధు, తాళ్లూరి రమేష్, నాయకులు సతీష్, కృష్ణవేణి, దేవిరెడ్డి నాగిరెడ్డి, రఘునాద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతావిష్కరణ చేసిన ఎస్ఐ రవీందర్ నాయక్.**

నేరేడుచర్ల జూన్ 2 నిజం చెపు తాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు సోమవారం 02-06-2025 రోజున ఉదయం 8-00 గంటలకు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నందు జాతీయ జెండా ఎగరవేసి ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ఆశయాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ఈ ప్రాంత ప్రజల సంతోషంగా ఉన్నారని ఎందరో ఉద్యమకారులు ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడం గర్వ కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలోనేరేడుచర్ల పోలీస్



సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఏ ఎస్. ఐ పోలీస్ స్టేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన మున్సిపాలిటీ అధికారులు

నేరేడుచర్ల జూన్2/నిజం చెపుతాం న్యూస్: కమిషనర్ %డ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం ఈరోజు అనగా తేది: 02.06.2025 సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలోమున్సిపాలిటీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ తీసి ప్లెడ్జ్ నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ శ్రీ షేక్ యాకుబ్ పాష కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు ప్రజా ప్రతినిధులు, సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# మతిస్థిమితం సరిగా లేక తప్పిపోయిన మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

పెన్ పహాడ్ జూన్ 2 నిజం చెపుతాం న్యూస్:పెన్ పహాడ్ మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామానికి చెందిన కుక్కడపు భాగ్యమ్మ 46 సంవత్సరాలు భర్త చనిపోవడంతో గత ఎనిమిది సంవత్సరాలుగా ఆమె తమ్ముడు కీర్తి ఎలమంచయ్య ఇంటిదగ్గర చీదేళ్ల గ్రామంలో నివసిస్తూ ఉండేది.ఆమెకు ఫిట్స్ వ్యాధితో పాటు మతిస్థిమితం బాగాలేక,మే 29వ తారీకు మధ్యాహ్నం కొబ్బరి నూనె తెచ్చుకుంటానని చెప్పి కిరాణంషాప్ దగ్గరకు వెళ్లినది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో చుట్టుపక్కల గ్రామాలలో పొలాల దగ్గర బంధువుల ఇళ్లలో ఆమెకోసం పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో జూన్ 1వ తారీఖున పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసినవారు పెన్ పహాడ్ పోలీసు స్టేషన్ ఫోన్ నెంబర్ 8712686032 కు,తప్పిపోయిన మహిళ కుక్కడకు భాగ్యమ్మ తమ్ముడు కీర్తి ఎలమంచయ్య చీదేళ్ల, 9848511656,8247582500 తెలియజేయగలరని కోరుతున్నారు.



# వానకాలం పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం






గరిడేపల్లి జూన్ 2 (నిజం చెపుతాం) సోమవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస %డ% కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు. శాస్త్రవేత్తలు%డ% వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై, వరిలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణ కావాలి అని రైతులు కోరారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కేవికే నందు లభించే వివిధ కూరగాయల, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస %డ% కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మనోజ్, స్వప్న, రియాజ్, త్రివేణి, శారద మరియు రైతులు కీసరి సైదయ్య, మద్దా భాస్కర్, సత్యనారాయణ, కీసరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులతో సమాజం సుభిక్షంగా ఉండాలి

హుజూర్ నగర్ జూన్ 2 నిజం చెపుతాం న్యూస్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్గంగమ్మ తల్లి ఆశీస్సులతో సమాజం సుభిక్షంగా ఉండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్ ఆధ్వర్యంలో మాధవరాయనిగూడెంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మాధవరాయనిగూడెంలో యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే గంగమ్మ జాతర గ్రామంలో అన్ని వర్గాల వారు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పులకరించుకుంటూ బందు మిత్రులతో కలిసి చేసుకునే విధానం. గ్రామ ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కడియం అశోక్, గౌరవ సలహాదారులుమేకల సైదయ్య, పట్టణ 27 వార్డ్ ఇంచార్జ్ శెట్టి శ్రీనివాస్ 2వ వార్డు ఇన్చార్జి కొత్తూరి బ్రహ్మాచారి, కర్నే కృష్ణ, వేముల అఖిల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# భూమాత సదస్సులు

హుజూర్ నగర్. జూన్ 2 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించిన భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి సదస్సులో గ్రామంలో ఉన్న రైతులు ఏమైనా భూమి సంబంధిత సమస్యలు ఉన్నట్టయితే రేపు వచ్చి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని హుజూర్నగర్ ఎమ్మార్వో నాగార్జున్ రెడ్డి తెలిపినారు

# ఘనంగా దిర్శించర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్ల జూన్, 2(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల న్యూస్ .మండలంలో దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. బాల్య మిత్రులు ఒకరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు కోణతం వెంకట్ రెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు. పి.సత్య నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు అచ్చయ్య,యాదయ్య, సైదిరెడ్డి, గుప్తా,వీరభద్ర శర్మ,రవీందర్, మేరి లలిత,జ్యోతి,పూర్వ విద్యార్థులు పల్వాయిలావణ్య,వనిత,జ్యోతి,స్వాతి,సుజాత,నాగరాజు,సుధాకర్, వెంకటేశ్వర్లు, శీను, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం



హుజూర్ నగర్ జూన్ 2 నిజం చెప్పుతాం న్యూస్ బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటి రామారావు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం హుజూర్నగర్ నియోజకవర్గం పిలుపుమేరకు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా మొదటిగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి అమరులకు నివాళులర్పించినారు అనంతరం టీచర్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు డాక్టర్ కె.ఎల్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత కెసిఆర్ పోరాట%శీ% అమరుల త్యాగాలతో ఉద్భవించిందని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో అప్పటివరకు ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని ఈ ప్రాంత ప్రజల అబిష్టానికి వ్యతిరేకంగా ఆంధ్ర తో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగుల ఉద్యోగాలను ఇక్కడి వనరులను ఆంధ్ర ప్రాంతానికి దోచిపెట్టి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన 369 విద్యార్థులను మలిదశ తెలంగాణ ఉద్యమంలో సుమారు 1500 మంది అమరుల బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను ఏకీకృతం చేయకపోతే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదన్నారు కెసిఆర్ ఉద్యమ ఫలితంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు కళ్యాణ్ లక్ష్మి ఆసరా పింఛన్లు సీఎంఆర్ఎఫ్ సాయం కెసిఆర్ కిట్టు అమ్మఒడి గురుకుల పాఠశాలలు నూతన జిల్లాల ఏర్పాటు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగ నియామకాలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలిపారని ఉద్ఘటించారు నేడు తెలంగాణ రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనలో అనాలోచిత న నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం రంగం ,పారిశ్రామిక రంగం ,విద్యారంగం తిరోగమనం వైపు ప్రయాణించడం వల్ల అనేక మంది రైతులు అసంఘటిత రంగ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ రామిశెట్టి రాము, మాజీ సర్పంచులు గల్లా సైదులు అద్దంకి సైదీశ్వరరావు పల్లె నాగిరెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు కామిశెట్టి వెంకటేశ్వర్లు రెక్కల శంబిరెడ్డి మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి షేక్ అలీ గువ్వల వీరన్న భూక్య చంద్రమౌళి ,కట్టా సతీష్ సాతులూరి వెంకటేశ్వర్లు మల్లేపల్లి నరసింహారావు మాడుగుల పరుశురాం , పారేపల్లి నరసింహారావు, లక్క వెంకన్న, కోలపూడి చంటి, చంద్రగిరి రాము రాగి శ్రీనివాస చారి ,శ్రీకాకుళ శ్రీనివాస చారి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు గండు సైదులు హుస్సేన్ మియా కృష్ణమోహన్ నరసింహారావు రాము శ్రీనివాస్ ముజీబ్ కిరణ్ ,తమ్మిశెట్టి జయరాం ,నాగ శేఖర్ రాజు, పంగ నరసింహారావు ,మేరీగా గురవయ్య ,ఇటు మల్ల మధు ,అమరోజు నాగరాజు ,ఎస్ కే రహీమా బేగం , అలవాల నరేష్ రాగిరాజశేఖర్ , ముంజంపల్లి నాగరాజు, దొంతగాని భాస్కర్ ,పల్లె సంతోష్ రెడ్డి , జక్కుల వెంకటేష్ జక్కుల వెంకటేష్ దగడ గోపి వినాయకరావు, పెద్ది పుష్ప, సయ్యద్ సైదా, పొదిల రాము ,కొరివి వీరయ్య ,పార్టీ నాయకులు గురువారెడ్డి ఇస్రాయిల్ నాగరాజు వీరబాబు మహమ్మద్ నాగేశ్వరరావు వేముల అఖిల్ ఎస్ కే బాల సైదా, పచ్చిపాల మైసయ్య చెడపంగు గోపి మామిడి వసంత్ తురక నరసింహారావు కోలపూడి విద్యాసాగర్ గొట్టే గోపాల్ , బుర్ర నరేష్ ,బానోతు నాగేందర్, లక్ష్మి ఎస్కే ముస్తఫాతదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మల్లీ దశ ఉద్యమకారులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి

## - బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




గరిడేపల్లి జూన్ 2 (నిజం చెపుతాం)తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ తో పాటు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రామకృష్ణ చారి తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలంగాణలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న పొలిటికల్ జేఏసీ బాధ్యులకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఒక్క నయా పైసా కూడా దక్కలేదని, ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక ఆటుపోట్లకు తట్టుకొని అనేక అవమానాలు భరిస్తూ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ తెలంగాణ మలిదశి ఉద్యమకారులు అనేక మంది పాల్గొన్నారని వారికి పణిగిరి సీతారామచంద్రస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిజంగా అర్హత కలిగిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లుతో పాటు నెలకు 5000 రూపాయల పెన్షన్ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భరోసా మరియు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ నూతన రాష్ట్ర ప్రభుత్వంలో పది సంవత్సరాలు అధికారం అనుభవించిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం వారిని చిన్నచూపు చూసిందని ఈ ప్రభుత్వపై మలిదశ ఉద్యమకారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు అడియాశలు కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులపైన రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఉన్నదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో మల్లీ దశ ఉద్యమంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీ వర్గాలకు చెందిన వారు మాత్రమే చేసుకున్నారని అందుకే ప్రభుత్వ వారి పట్ల చిన్నచూపు చూస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు గానీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు గానీ రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు గానీ నరేంద్ర మోడీ కుటుంబ సభ్యులు గాని ఎవరు ఆత్మ బలిదానం చేసుకోలేదని, 1400 మంది నవ యువ కిశోరాలు ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణలో అధికారు%శీ% అనుభవిస్తున్న వారు వారి కుటుంబాల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన హితవు పలికారు.

# ముగిసిన టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):- నిజామాబాద్లో ముగిసిన టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభలు ముగిశాయి. టీయూసీఐ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నామన్నారు. ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల నాలుగు వ్యతిరేక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 02(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్ గారి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలను జరుపుకున్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్ గారి ఆద్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర పార్టీ జెండాను ఎగరవేసి,ప్రొఫెసర్ జయశంకర్,శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, కురుమ సంఘం తాలుక అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,మాజీ కౌన్సిలర్లు అభిషేక్ శెట్కర్, విట్టల్, కో ఆప్షన్ సభ్యులు అంబదాస్,కురుమ సంఘం తాలుక ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్లు సంగప్ప,దత్తు,నాయకులు కొమ్ము శేఖర్, శివకుమార్, రాములు, చింటూ నరేష్, కిషోర్ గౌడ్,లక్ష్మణ్,సాయి యాదవ్ దస్తగిరి,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జనగాం జిల్లా జూన్ 2 ( నిజాం చెప్తాం):జనగామ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకొని నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరులకు నివాళులర్పించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):– నిజామాబాద్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని వారు కోరారు.



# నిజామాబాద్లో డ్రోన్ మొబైల్ పర్యవేక్షణ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):–ప్రజల భద్రతను పెంచడం, పోలీసింగ్ పద్ధతులను ఆధునీకరించడంలో భాగంగా నిజామాబాద్ పోలీసులు స్మార్ట్ పోలీసింగ్ కార్య క్రమంలో భాగంగా డ్రోన్ మొబైల్ పెట్రోలింగ్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం టీజీఎండీసీ చైర్మన్ అనిల్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీస్ పరేడ్ గ్రౌండ్లో లాంఛనంగా ప్రారంభించారు.



# : టీయూసీఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):– టీయూసీఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ను నియమించారు. ఉపాధ్యక్షులుగా ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శులుగా బి. మల్లేష్, డి.కిషన్, కోశాధికారిగా పి.సాయన్న కార్యవర్గ సభ్యులుగా మురళీ, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రెహనా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న, ఏడుగురు కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





# దశాబ్దాల కాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు.

**సుదీర్ఘ స్వప్నం.. సాకారమైన సుదినం నేడు.**
**సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ.**
**స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువ లేనివి. వారికి జోహార్లు తెలియజేసుకుంటూ.**
**ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 2 (నిజం చెబుతాం)ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఎగరవేసి ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిసి ఆంజనేయులు , కార్పొరేటర్ బన్నాల గీత,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, ముశ్యాం శ్రీనివాస్ , ఆకుల మహేందర్ ,అన్య బాలకృష్ణ , పిల్లి నాగరాజు, సర్వ బాబు యాదవ్, చింతల నరసింహారెడ్డి , బింగి భరత్ గౌడ్ ,



జట్టా కిషోర్ , పంగ రాజేశ్వర్ రెడ్డి , నిరంజన్ చారి , నాగుల సురేష్ ఐలేష్, రంగా భాస్కర్ గౌడ్ జగన్ లింగంపల్లి ప్రభాకర్,నరేంద్ర చౌదరి, శ్రీకాంత్ ,కాలేరు జై నవీన్ ,కడిగే శేఖర్ గుడి మధుసూదన్ రెడ్డి,బివీ నరసింహా కొండల్ రెడ్డి,పిట్టల నరేష్ , కొక్కొండ జగన్ , మస్కా శేఖర్ ,తెల్కల గోపాల్ రెడ్డి , మల్లేష్ , బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):– తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిజామాబాద్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):–బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసుకొని అమరవీరులకు నివాళులర్పించారు.

# అభివృద్ధిలో ప్రయాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిజామాబాద్ జిల్లా: చైర్మన్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):– సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిజామాబాద్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని అన్నారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు,ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 2 (నిజంచెపుతాం)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండాని ఆవిష్కరించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి పరిచారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో ప్రజలు కాంగ్రెస్ పాలనతో ఎంతో



విసిగిపోయారని, మళ్లీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని కొనియాడారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఊర్కొండ న్యూస్ 02 నిజం చెపుతా నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో ఈరోజు ఎం కే జీ .యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారకార్థం నిర్వహించే యు పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో 2 నిమిషాలు మౌనం పాటించి ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభోత్సవానికి..ముఖ్య అతిథులుగా పాల్గొన్న.ఊర్కొండ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ గారు, ఊర్కొండ మండల మాజీ సర్పంచ్ మ్యకల శ్రీనివాసులు, ఊర్కొండ బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కొండ గిరి గారు,ఆంచోజు రాజేష్ చారి, గుణగుంట్లపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు,బండి మల్లేష్, కంఠం సందీప్,ఆలకుంట మల్లేశ్ లతో ఇరుజట్ల క్రీడాకారులకు టాస్ వేయడం జరిగింది. ఊర్కొండపేట .ఎం కే జీ .యువసేన సభ్యులు అందరూ కలిసి ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింద.ఊర్కొండపేట మొదటి బహుమతి ప్రదాత 10,000 రూపాయలు,ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ గారు రెండో బహుమతి దాత 5,000 రూపాయలు,ఊర్కొండ



బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కొండ గిరి అన్నదాన దాత మో%శీ%డెల్ల శ్రీశైలం, క్రికెట్ బాల్స్ %ఁ% కూల్ డ్రింక్స్ దాతలు, తిరుమోని బాలు,అలకుంటా మల్లేష్, ఈ కార్యక్రమంలో.మండల నాయకులు ఊర్కొండపేట క్రీడాకారులు మరియు నాయకులు తదితరు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 02(నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే గారి స్వగృహం ఎదుట ఖేడ్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజానీకానికి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష గుర్తించి పక్కా రాష్టం లో కాంగ్రెస్ పార్టీ నష్టం జరుగుతుంది అని తెలిసి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రన్నీ ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీ గారికి దక్కుతుందన్నారు. అమరుల ఆశయ సాధన కోసం, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో ప్రజలకు మంచి పాలనను ఆదిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆనంద్ స్వరూప్ శెట్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ,శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ ఖేడ్ మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. రైతులకు రుణమాఫీ నిరుపేదలకు సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు భూభారతి చట్టం రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంబండ వర్గాల ప్రజలు ముఖాలలో చిరునవ్వు చిందిస్తుందన్నారు. ఈ వేడుకల్లో కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శీ%గ్వర్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ::అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# పోరాడి రిటర్మెంట్ బెనిఫిట్ సాధించిన అంగన్వాడీలు



**- రిటర్మెంట్ బెనిఫిట్ జీవో నంబర్ 8 విడుదల చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 ( నిజం చెపుతాం)దశలవారీగా అంగన్వాడీలు పోరాటం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం రిటర్మెంట్ జీవో 8 జారీ చేయడం జరిగిందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు ) జిల్లా అధ్యక్షురాలు శశికళ జిల్లా కార్యదర్శి మంజుల సిఐటియు జిల్లా అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్ లు ఆదివారం సంయుక్తంగా ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు .పట్టు వదలని విక్రమార్కుల్లా అంగన్వాడి పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం దిగి వచ్చిందని పోరాడి పదవీ విరమణ ప్రయోజనాలు ఉపాధ్యాయులకు 2లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయాలు సాధించిన అంగన్వాడీలకు జేజేలు తెలిపారు. ఈ జీ ఓ సవరించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2024 జూలై నుంచి రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు కూడా వర్తింప చేయాలన్నారు.

# డాక్టర్ రాంబాబు లేనిలోటు పూడ్చలేనిది బిజెపి,వి ఎచ్ పి నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 02 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా వి ఎచ్ పి. అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిదని బిజెపి, వి ఎచ్ పి నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ రాంబాబు దశదిన ఖర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాంబాబు మృతితో హైందవ సమాజం పెద్దదిక్కు కోల్పోయిందని అన్నారు. అనతి కాలంలోనే రాంబాబు హైందవ సమాజం జాగృతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయా లను కొనసాగించా లని పిలుపు నిచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వి



ఎచ్ పి నేత కన్న శివకుమార్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, ప్రభంజన్, మోహన్,హన్మంతు,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు




జడ్చర్ల జూన్ 2 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నేడు జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నేడు జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లిఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి కౌన్సిలర్ రాజు కాంగ్రెస్ నాయకులు మినాజ్ రవిశంకర్ భాదమి కాట్రపాడు లక్ష్మయ్య బుక్క వెంకటేశం ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**జడ్చర్ల జూన్ 2 (నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లై వాక్ అసోసియేషన్ జడ్చర్ల ఆధ్వర్యంలో జడ్చర్ల మినీ స్టేడియం జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మొదటి క్రీడాకారులు, ప్రజలు జాతీయ జెండా చేతబూని స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ తో కలిసి ఫ్లై వాక్ అసోసియేషన్ అధ్యక్షులు కాల్వ రామిరెడ్డి జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల ఆత్మ బలిదానాలు విద్యార్థుల పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. నీళ్లు నియామకాలు నిధులకై తెలంగాణ సాధనకై అసువులు బాసిన ఎందరో అమరవీరులకు ఈ సందర్భంగా నివాళులు అర్పిస్తూ మన తెలంగాణ అన్ని విషయాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే హర్షంగా నిలుస్తున్నది ప్రభుత్వాలు ఏవైనా అభివృద్ధి ఒకటే మంత్రంగా తెలంగాణ దినదినాభివృద్ధి చెందుతూ ఉండడం మనందరికీ గర్వకారణం. ఇలాగే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది మునుముందు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాన్నారు.

**జడ్చర్ల జూన్ 2 (నిజం చెపుతాం**

)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచ వేద విద్య మందిర ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీ ఫేస్ వన్ రోడ్ %అశీ 5,ఎ% లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. , ఎందరో త్యాగధనుల ఆత్మ బలిదానాలు విద్యార్థుల పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. నీళ్లు నియామకాలు నిధులకై తెలంగాణ సాధనకై అసువులు బాసిన ఎందరో అమరవీరులకు ఈ సందర్భంగా నివాళులు అర్పిస్తూ మన తెలంగాణ అన్ని విషయాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే హర్షంగా నిలుస్తున్నది

# సోనియమ్మ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు




**- ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 2(నిజం చెపుతాం)సోనియమ్మ దయ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన ఘనత సోనియమ్మకు, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతాయన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి ఎప్పటికీ కృతజులుగా ఉండాలన్నారు. సోమవారం ఉప్పల్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఉప్పల్ లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పరమేశ్వర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఉప్పల్ , రమంతాపూర్,హబ్సిగూడ,చిలకనగర్ నాచారం డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,రఫీక్,రాజేష్ ముదిరాజ్, విజయ్ కుమార్,బండారి శ్రీకాంత్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎస్,సి సెల్,బీసీ సెల్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు-పిట్టల నరేష్ ముదిరాజ్,

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్జూన్ 2 ( నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాలను స్థానిక నాయకులతో కలసి పిట్టల నరేష్ ముదిరాజ్ జాతీయ జండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నాడు ఒక్కడే కేసీఆర్ మన నీళ్లు నిధులు నియామకాలు మనగ్గావాలని ఎన్నో పదవులను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి సకలజనులని ఏకం కేసీఆర్ చచ్చుడో తెలంగాణ ఒచ్చుడో అని నిరాహార దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు ఒంచి తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన ఘనత బాపు కేసిఆర్ కె దక్కుతుందని ఆయన చరిత్రలో నిల్చిపోతారని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు ఉద్యమమం లో నా పాత్ర కూడా ఉండడం చాల గర్వకారణమని రాష్ట్ర ప్రజలు మల్లి కేసిఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని మల్లి రాబోయేది మన ప్రభుత్వమేనని బంగారు తెలంగాణ పునర్నర్మాణం లో భాగస్వాములమవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్



నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్ పల్లె నర్సింగ్ రావు జల్లి మోహన్ గుడి మధుసూధన్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆకిటి బాల్ రెడ్డి ఎడ్ల పరమేశ్వర్ మాటేటి కైలాసం గిరెడ్డి జనార్దన్ రెడ్డి కొంపల్లి రాజు కుమార్ సదానంద్ చారి మంగలి రమేష్ ఉపేందర్ బలరాం మహిళా నాయకురాలు స్వప్న విజయ సువర్ణ రేణుక యువజన నాయకులు మేకల జీవన్ కల్వల సంతోష్ ముదిరాజ్ పాలమాకుల సురేష్ ఆకాష్ యాసరేని నరేష్ పొట్ట వినోద్ పొట్టోలు రాజు కట్ట వీరారెడ్డి కల్వల సురేష్ యెల్లబోయిన ప్రవీణ్ బండి లింగన్న ఆటో యూనియన్ మరియు ఆటో ట్రాలీ యూనిన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...లి

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి, జూన్ 02 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆర్డీఓ అశోక చక్రవర్తి ఆవిష్కరించారు రాజు పటేల్ నయబ్ తహశీల్దార్,మాధవరెడ్డి గిర్ధవర్,ఆర్డీఓ కార్యాలయం,ఎమ్మార్వో కార్యాలయ ఉద్యోగులు అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పరామం లో తెలంగాణ ఆవిర్భవా సంబరాలు

**- అలరించిన కూచిపూడి నృత్యప్రదర్శన**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 2(నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం డాక్టర్ జ్యోతి శేఖర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గజవదాన బెదువే, శ్రీవిఘ్న రాజాం భజే, విన్నపాలు వినవలె, రామచంద్రుడితడు, నామరామాయణం, శివాష్టకం, నీలమేఘ శరీర, అష్టపది, వసంత స్వరజతి అంశాలను గాయత్రీ, అంవిత పావని, నోషిత, వైష్ణవి, ఈషా, లిఖిత, భవజ్ఞ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# నిమ్స్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పంజాగుట్ట జూన్ 2(నిజం చెప్తాం) నిమ్స్ లో తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా సంచాలకులు నగరి బీరప్ప ముందుగా మహనీయుల ఫోటోలకు పూలదండలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాలతో మరియు గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర నరసింహ చేసిన సహాయ సహకారాలతో నిమ్స్ సాధించిన ప్రగతిని వివరించారుప్రభుత్వ సహకారంతో పేదలకు నాణ్యమైన సేవలను ముఖ్యం గా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా, ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు నాణ్యమైన అతి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సుపరిండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ , ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతివీర్, అడిషనల్ సూపరిండెంట్స్ డా. కే వి కృష్ణ రెడ్డి, డా. లక్ష్మి భాస్కర్,డా. గంగాధర్, డా. పరం జ్యోతి, డా. రేణు పూజిత, సత్య గౌడ్ (మీడియా ఇంచార్జ్ ), మార్తా రమేష్, రాంబాబు,



శ్రీనివాసులు,మరియు పెద్ద ఎత్తున ఉద్యోగులు, వైద్య, నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఇర్విన్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



మాడ్గుల జూన్ 02 (నిజం చెవుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో, కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం గ్రామానికి చెందిన బావండ్లపల్లి ఎల్లమ్మ, ఒగ్గు మంజుల,కోప్పు చంద్రమ్మల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గృహ నిర్మాణ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదెమోని దళపతి గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బావండ్లపల్లి కోటయ్య, సూదిని శ్రీకాంత్ రెడ్డి,నాయకులు బొడ్డు యాదయ్య,బొడ్డు శంకర్,ఎరుకలి శివకుమార్ గౌడ్, పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్,పగడాల కొండయ్య,గాదెమోని జగదీష్,మహేంద్ర చారి,పగడాల వెంకటయ్య (ధర్మ),సయ్యద్ మీర్, సలీం,గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ అభిమానులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మియాపూర్ అభయాంజనేయస్వామి ఆలయం లో ఘనంగా సాయిబాబా ఆలయ 21వ వార్షికోత్సవం



శేరిలింగంపల్లి, జూన్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ లో నీ అభయాంజనేయస్వామి ఆలయంలో సాయిబాబా ఆలయం 21 వార్షికోత్సవం సందర్భంగా ఆలయం లో బాబా కీ ప్రత్యేక పూల తో అలంకరించి పూజలు నిర్వహించిన ఆలయ అర్చక బృందం దర్శించిన భక్త మహాశయులకి తీర్థ ప్రసాదములు అందించి అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం ను పుర ప్రముఖులు, సంఘ సేవకులు రాచమల్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,రాచమల్ల కృష్ణ గౌడ్, బండారు రామచందర్ ముధిరాజ్, రాగిర్ శంకర్ గౌడ్,వీరమల్ల అశోక్ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, తాంద్ర రాజు గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్, బండారు మహేందర్ ముధిరాజ్, మన్నె సురేష్ ముధిరాజ్, బాబు గౌడ్, నాని గౌడ్,విజయ్ ముధిరాజ్,అనిల్ ముధిరాజ్ ల తో పాటు అశేషమైన జనవాహిని పాల్గొన్నారు.

# మాడ్గులలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల జూన్ 02( నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వారి ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలలో నిర్వహించారని వెంకటేష్,సాయన్నలు తెలిపారు. ఈ సమ్మేళనానికి వివిధ ప్రాంతాలలో వివిధ రంగాలలో స్థిరపడ్డ వారు వారి కుటుంబీకులతో కలిసి మాడ్గులకు చేరుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందోత్సవాల మధ్య ఆటపాటలతో గడిపారు. ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్,నరసింహ, వెంకటేష్,రాజు,శేఖర్,శేఖర్,సుధాకర్, మధుకర్, శివ మధుసూదన్, చెన్నయ్య,రామ కిష్టయ్య, రాములయ్య,జి కృష్ణయ్య,ఎస్ మల్లయ్య, ఎస్ లక్ష్మయ్య,ఎస్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కీ నిధులివ్వండి



ఎంపీ డీకే అరుణకు వినతిపత్రంనిజం చెపుతాం జూన్ 2 కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ రైల్వే బ్రిడ్జి నుండి మక్త గూడ వరకు డబుల్ బిటి రోడ్ నిర్వహించాలని, కొత్తూరు మండలంలో కొన్ని గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్థం అయ్యాయి కాబట్టి మండలంలో కావలసిన సి సి రోడ్లకు నిధులు, అలాగే గూడూరు గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామంలో వెలుగులు నింపాలని మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ కు హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించారని మహేందర్ రెడ్డి తెలపడం జరిగింది..

# తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు





శేరిలింగంపల్లి, జూన్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ ఆధ్వర్యంలో తదితర కార్పొరేటర్లతో ముఖ్య నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలోని రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ వారి ఆహ్వానానికి ఆరంభ టౌన్షిప్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని రాగం నాగేందర్ యాదవ్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, పిల్లి యాదగిరి, షఫీ, సుధాకర్ రెడ్డి, రవీందర్, కుటుంబ రావు, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, మల్లేష్ యాదవ్, నర్సింహా, ముసలయ్య, రవి, దస్తగిరి, సుగుణరావు, దానయ్య, అజాజ్, రజాక్, అక్బర్, సతీష్, వెంకటేష్, ఖాజా, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మల్లికాంబ, మహేశ్వరి, ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, అడ్వైసర్ కాంచన, ఈసీ మెంబర్లు ప్రసాద్, రాజ్ కుమార్, హైమ, కృష్ణ శ్రీనివాస్, మాధవ్, సరస్వతి, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార స్వామి, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సుజాత, కనకలక్ష్మి, ముంతాజ్ బేగం, లక్ష్మి, కుమారి, జయమ్మ, సుధారాణి, సబియా, తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి, జూన్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : –**





శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మారబోయిన రవి యాదవ్ జాతీయ జెండా ను ఎగిరేసిన అనంతరం మసీద్ బండ చౌరస్తా లో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండా ను ఎగిరేసిన మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులను గుర్తుకు చేసుకుంటూ వాళ్ల బలిదానం వృధా కాలేదని ప్రతి ఒక్క పోరాట వీరుడి రక్తంతోనే తెచ్చుకున్న తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్షలకు, వేలాది మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అని అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాలని ఆకాంక్షిస్తూ, తెలంగా రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మహిళలు, యువత,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాలు

## రూ. 20 వేలతో పుస్తకాలు సమకూర్చేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విరాళం

షాద్ నగర్ జూన్ 2 (నిజం చెపుతాం )బీ గ్రంథాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాల వంటివని గ్రంథాలయాలు సమాజానికి విద్యాసంబంధిత మరియు సాంస్కృతిక కేంద్రాలుగా ఉపయోగపడతాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి తదితర సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 20వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వెయ్యి పుస్తకాలను సేకరించగా వాటిని ఎమ్మెల్యే ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..గ్రంథాలయాలు సమాజానికి జ్ఞానాన్ని పంచుకోవడానికి, చదువుకోవడానికి మరియు సమాచారం పొందడానికి ఒక ముఖ్యమైన సాధనంగా ఉంటాయని అభివర్ణించారు. గ్రంథాలయాలు సమాజంలో వివిధ విధులు నిర్వర్తిస్తాయనీ వీటిలో సమాచారాన్ని సేకరించడం, నిర్వహించడం మరియు అందించడం కూడా ఉన్నాయనీ అన్నారు. గంథాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పుస్తక సేకరణ కార్యక్రమం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రూప్ విద్యార్థుల సౌలభ్యం కోసం పుస్తకాలను అందుబాటులో పెట్టడం గొప్ప విషయం అని అన్నారు. విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిస్తున్న చొరవ ఎంతో గొప్పదని అన్నారు. అదేవిధంగా ముఖ్యమైన పుస్తకాల కోసం 20,000 రూపాయలు విరాళాలని



ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, రఘునాయక్, ఇబ్రహీం, కత్తి చంద్రశేఖర అప్ప, తిరుపతి రెడ్డి, సర్వర్ పాషా, ముబారక్ ఖాన్, క్యూసెట్ శీను, మాధవులు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం...





గండిపేట్, జూన్ 2 ( నిజం చెపుతాం): 1994-95 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వికారాబాద్ జిల్లా పూడూరు మండల్ కంకల్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, వెంకట రాములు, వెంకటస్వామి, వెంకటరామిరెడ్డి, పాండురంగం, శ్రీలత గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒకే చోట సమావేశం కావడంతో ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాగా మిత్రుడు హరీశ్వర్ కు బైపాస్ సర్జరీ కావడంతో స్నేహితులందరూ కలిసి 50వేల రూపాయలు సహాయం అందజేశారు. ఎం రాములయ్య, ఎం లక్ష్మయ్య, వెంకటేష్, ఖలీల్, బి. రమేష్, ఎం. రమేష్, నాగేష్ గురు, రాజ్ కరుణాకర్ రెడ్డి, శేఖర్, ఆంజనేయులు, సురేందర్, చంద్రశేఖర్, గోవిందు, సదానందం, విజయలక్ష్మి, బ్రహ్మాత, వసంత, ఏ. విజయలక్ష్మి, సుజాత, రమాదేవి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




శేరిలింగంపల్లి, జూన్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి చందానగర్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మరియు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ పోరాటంలో అమరులైన పోరాట యోధులకు నివాళులర్పిస్తూ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో బీసీల ఆత్మగౌరవం కోసం మరోక సామాజిక ఉద్యమం చేయాలని అన్నారు. సమాజంలో మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సమాన వాటా కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరికీ వెనుకబడిన కులాలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించాలి అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ భేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒం గోరు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ సంఘాల అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, మియాపూర్ బిసి సంఘం అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ బీసీ నాయకులు డాకయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం కిషోర్, మున్నూరు సంఘం వినోద్, మరియు బిసి మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్...




గండిపేట్, జూన్ 2 (నిజం చెపుతాం): వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి పార్టీ చేపడుతుందని ఆ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి గంపల సతీష్ లు అన్నారు. ఈ సందర్భంగా వన్ నేషన్, వన్ ఎలక్షన్ కార్యక్రమాన్ని గోల్కొండ డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు అంజయ్య యాదవ్, సతీష్ కుమార్, శ్రీకాంత్, అర్జున్ యాదవ్, సాయికుమార్, బాల మల్లేష్ యాదవ్, స్రవంత్, సాయికుమార్, గీత, జస్వాల్, శ్రీకాంత్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



# మాడ్గుల మండలంలో నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**- తాహసిల్దార్ వినయ్ సాగర్..**



మాడ్గుల జూన్ 02 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ప్రభుత్వ ఆదేశానుసారం 15 రెవెన్యూ గ్రామాలలో తాహసిల్దార్ వినయ్ సాగర్, డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డిలు రెండు బృందాలుగా ఏర్పడి నేటి నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులలో దరఖాస్తు చేసుకొని సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఆయన తెలిపిన వివరాల మేరకు ఈనెల 3న సుద్ధపల్లి,గిరి కొత్తపల్లి,4న అన్నే బోయినవల్లి,కోలుకులవల్లి,5న బ్రాహ్మణపల్లి,మాడ్గుల 6న దొడ్లపహాడ్,అందుగుల 9న అవురంవల్లి,ఆర్కపల్లి,10న కలకొండ,అప్పారెడ్డిపల్లి 11న నాగిళ్ళ,రమణంపల్లి,12న ఇర్విన్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ వినయ్ సాగర్ తెలిపారు.

# తపాలపూర్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము

జన్నారం , జూన్ 2 , (నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని తపాలపూర్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమును పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు ప్రధాన ఉపాధ్యాయులు ఎల్.మురళీధర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, తెలంగాణ అభివృద్ధిలో మన బాధ్యతల గురించి వివరించారు. అమరవీరులను స్మరించుకుంటూ నినాదాలు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాలలో స్వీట్స్ పంచడం జరిగిందని అన్నారు. మరియు బడిలో పిల్లల నమోదు కై ప్రైవేట్ పాఠశాలల కు వెళ్లే విద్యార్థులను తపాలపూర్ హై స్కూల్ లో చేర్పించడానికి కార్యాచరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేత

**- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్..**

మాడ్గుల జూన్ 02 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేసినట్టు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య (చంటిబాబు), మాజీ వైస్ ఎంపీపీ రామస్వామి,పందుల శ్రీకాంత్ గౌడ్, కొప్పుల శ్రీరాములు గౌడ్, కొప్పుల యాదయ్య గౌడ్,బక్కయ్య, సంజీవ,అంగన్వాడి టీచర్ విద్యావతి, ఆశా వర్కర్లు యాదమ్మ,మమత తదితరులు పాల్గొన్నారు.



# మార్పు రావడం అంటే ఇదేనేమో !

జన్నారం , జూన్ 2 , (నిజం చెపుతాం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభించనుంది.అయితే జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ పాఠశాలలో మాత్రం ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకంతో ఏకంగా 32 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం చాలా ఆనందాన్ని కలిగించిందని పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోడానికి మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మేము మా ఉపాధ్యాయులు నిరంతరం ప్రయత్నిస్తామని అన్నారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యార్థుల పోషకులను ప్రోత్సహిస్తున్న మండల విద్యాధికారి ఎన్. విజయ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**జన్నారం, జూన్ 2, (నిజం చెపుతాం న్యూస్):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారామ్ రెడ్డి , సులవ జనార్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.మండల అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం స్థాపించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతీరూపంగా , వేలాది మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్నది మన తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఈ అధికార పార్టీని ఎండగడుతూ ప్రజా సంక్షేమానికి కృషి చేద్దామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ ప్రతినిధులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



**ఇచ్చోడ జూన్ 2,(నిజం చెబుతాం న్యూస్)**

ఇచ్చోడ మండలం కేంద్రం లోని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ అరుణోదయ మండల సమాఖ్య ఇచ్చోడ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, అరుణోదయ మండల సమాఖ్య కార్యాలయంలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సోమవారం ఏపిఎం దయాకర్ మాట్లాడుతూ మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా, వేలాది మంది ఆత్మ బలిదానాలతో



సాధించుకున్నామన్నది మన తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం దయాకర్, సీసీ భాస్కర్, మల్లయ్య, జ్ఞానేశ్వర్, సుజాత, వెంకమ్మ, మైమున్ బి, శకుంతల, సునిత, మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, వందన, ఆపరేటర్ బర్కుంట శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడ, జూన్ 2, (నిజం చెపుతాం న్యూస్):**



ఇచ్చోడ మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ ఎస్ పార్టీ ఇచ్చోడ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల అధ్యక్షులు ఏనుగు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని కలిసిన సామ రుపేష్ రెడ్డి.

అదిలాబాద్ జూన్ 2,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.స్థానిక పెనుగంగా భవన్ లో షబ్బీర్ అలీని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిని ఆయన అభినందిస్తూ ప్రతి నాయకులు కార్యకర్త పదవుల కోసమే కాకుండా పార్టీ కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఇందులో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి,బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తదితరులు ఉన్నారు.



# మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన్నారం , జూన్ 02 , (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని ధర్మారం చౌరస్తానందు మాల మహానాడు జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జన్నారం మండల మాల మహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బొట్ల సంజీవ్, కార్యదర్శి కండ్లే శ్రావణ్,మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల సురేష్,పాతబాలరాజ్,దాముక రాజరత్నం,బండ దేవేందర్,అక్క వత్తుల దేవయ్య,ముల్కల ప్రభాకర్, కోడి ఇసాక్,భూమన్న స్వామి,సిటిమల్ల భరత్ కుమార్,మేకల మాణిక్యం,కండ్లే చంద్రయ్య,యూత్ అధ్యక్షులు అంబటి శరత్ కుమార్,గూడెపు కార్తీక్,దాసండ్ల నవీన్ కుమార్,మూగల సుధాకర్,కొప్పుల రాము,అంబటి కాంతయ్య,కండ్లే జయరాజు,కండ్లే సతీష్, సాగర్,ఎల్లయ్య,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**- జెండాను ఎగరవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 2 (నిజం చెప్పుతాం)సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, జాతీయ జెండాను ఎగరవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. పాల్గొన్న జెడ్పి సీఈవో గోవింద్, అధికారులు, సిబ్బంది, తదితరులు.

**లోకేశ్వరం, జూన్ 2 (నిజం చెపుతాం )**

లోకేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా తెలంగాణ భారత రాష్ట్ర సమితి జెండా, జాతీయ జెండా ను ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మరియు బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సాగర్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మాజీ ఎంపిటిసి సాయన్న, బి ఆర్ ఎస్ నాయకులు గంగాధర్,హరీష్, సందీప్, సుధాకర్ ప్రకాష్,ప్రవీణ్,కార్యకర్తల పాల్గొన్నారు.



# పేరుకుపోయిన చెత్తాచెదారం

ఇచ్చోడ జూన్ 2,(నిజం చెబుతా%శీ% న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని ముఖరా ( బి)లో చెత్త పేరుకుపోయింది . ముఖర( బి) గ్రామం నుండి ముఖార(కే) వెళ్లే ప్రధాన రహదారిలో కుళ్ళిన వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి . గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, చెత్తను తొలగించాలని గ్రామస్తులందరూ కోరుతున్నారు.



# సేవకు దక్కిన గుర్తింపు

**- నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ వంశీకృష్ణ**

తలమడుగు జూన్ 02 ( నిజం చెపుతాం ప్రతినిధి): 12 వ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ వంశీకృష్ణ కు ప్రభుత్వ చీఫ్ విప్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా అయన చేసిన సేవలకు ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య విషయం లో ఎటువంటి రాజి పడకుండా ప్రజల ఆరోగ్యమే ముఖ్యంగా విధులు నిర్వహించడం జరుగుతుంది అని దానికి గుర్తింపు గా రాష్ట్ర ఆవతరణ వేడుకలో ముఖ్య అతిథులు సమక్షంలో లో ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రజలకు మరిన్ని ఆరోగ్యపరమైన సేవలు అందించేకు ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు ఈ అవార్డు మరింత బాధ్యత ను పెంచిందని అయన తెలిపారు



# ఊరురా అవతరణ సంబరాలు




## - అన్ని ప్రభుత్వ కార్యాలయలు పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో లో సంబరంగా జరిగిన అవతరణ దినోత్సవం

తలమడుగు జూన్ 02 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు స్థానిక ఆయా ప్రభుత్వ కార్యాలయాల లో అధికారులు జాతీయ జెండా ఎగురావేశారు అనంతరం అధికారులు మాట్లాడుతూ పదకొండు ఏళ్ళు పూర్తి చేసుకొని పన్నెండవ ఏటా అడుగు పెట్టిన శుభ సందర్భం గా అందరికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు నీళ్ళు నిధులు నియామకాలు అనే నినాదం తో ఉవేత్తున ఎగిసిన ఉ ద్యమం లో ఎన్నో పోరాటాలు ఎంతో మంది జీవితాలను త్యాగాలు ప్రతీక గా ఈ రోజు మనం ఈ అవతరణ వేడుకలు జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు



## విద్యార్థులకు సన్మానం..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం లో గల జడ్పీహెచ్ యస్ పాఠశాల లో మండల విద్యాధికారి ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రావ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు ఈ సందర్బంగా ఎస్ఎస్సి ఫలితాలలో స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులు మెస్రం కళ్యాణి మరియు సెకండ్ టాపర్ అవంతి లకు ఆత్మీయ సన్మానం చేశారు అనంతరం ఉత్తీర్ణులు అయిన అందరూ విద్యార్థులను అభినందించడం జరిగింది అలాగే సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు తయారు చేసిన డ్రాయింగ్ ఎంబ్రాయిడరీ కుట్లు అల్లికలు మొదలైనవి ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ సునంద ఉ పాధ్యాయులు వెంకటేశ్వర్ వినోద్ రెడ్డి మురళీధర్ రాకేష్ రవీంద్రకుమార్ రాజేందర్ నగేష్ నర్సయ్య సంతోష్ శ్రీనివాస్ చైతన్య రాధిక మొదలైన వారు పాల్గొన్నారు.

# జొన్న రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలి





## - సుంకిడి అంతరాష్ట్ర రహదారి వద్ద తలమడుగు తాంసీ భీంపూర్ మండల బీఆర్ యస్ నాయకుల ధర్నా

తలమడుగు జూన్ 02 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేసుకొని నెల పూర్తి కావొస్తున్న ఇప్పటి వరకు రైతులకు డబ్బులు చెల్లించట్లేదని ప్రభుత్వం వెంటనే జొన్న రైతులకు డబ్బులు చెల్లించాలని తలమడుగు తాంసి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం తలమడుగు మండలంలోని సుంకిడి అంతరాష్ట్ర రహదారి బైఠాయించి నిరసన తెలిపారు ఈ విషయం తెలుసుకున్న రూరల్ సీఐ ఫణిదర్ అక్కడకు చేరుకొని ఆందోళన చేస్తున్న నాయకులను అడ్డుకున్నారు ఈ సందర్భంగా బారసా నాయకులు మాట్లాడుతూ అధికారం చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఈరోజు అన్నం పెట్టే రైతన్నలను సైతం మోసం చేసిందన్నారు. రైతుల వద్ద జొన్నలు కొనుగోలు చేసి నెల పూర్తి అయిన కూడా ఇప్పటి వరకు డబ్బులు చెల్లించట్లేదని మండిపడ్డారు రైతులను అందుకోవడం లో ప్రభుత్వం విఫలం అయ్యిందని రైతుల నుండి కొనుగోలు చేసిన జొన్నలను తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు తోట వెంకటేష్ మెట్టె కిరణ్ కుమార్ కేదారిశ్వర్ రెడ్డి అబ్దుల్లా శ్రీనివాస్ రెడ్డి తలమడుగు తాంసీ భీంపూర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం




పాలేరు, జూన్ 2 ( నిజం చెపుతాం న్యూస్ ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ లో ఆవరణలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ 2న స్వరాష్ట్ర స్వప్నం సహకారం అయిన రోజు అని , ఆరున్నర దశాబ్దాలు ఆకాంక్షలు నెరవేరినరోజని, నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదమని, ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం, అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం, అసాధ్య భావనను సుసాధ్యం చేసిన శుభదినం, స్వేచ్ఛ సమానత్వం సంక్షేమం అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మరోసారి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి మరియు పరిసరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు,వివిధ హోదాలో ఉన్న రాజకీయ ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు జూన్ 2 ( నిజం చెపుతాం న్యూస్ )**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయము నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లోలెవర్ రమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, ఏఎంసీ మరియు సి డి సి డైరెక్టర్లు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన తదనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 65 సంవత్సరాలగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు సుదీర్ఘంగా సాగిన ఈ పోరాటంలో ఎందరో మహానుభావులు, మరియు విద్యార్థులు మేధావులు తమ ప్రాణాలను బలిగా పెట్టి ఈ



ఉద్యమం సాగిస్తున్న తరుణంలో మన ప్రియతమ తల్లి శ్రీమతి సోనియా గాంధీ మన తెలంగాణ యొక్క పరిస్థితి, స్థితిగతులను సుదీర్ఘ ఆలోచనలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసి, ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, మరియు మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం స్థాయి మరియు కూసుమంచి మండల స్థాయి మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో ఉన్న రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు, జూన్ 2 ( నిజం చెపుతాం న్యూస్)**



ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్. అనంతరం తెలుగు తల్లి చిత్ర పటానికి సిబ్బందితో కలిసి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధికై తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అంకితమిచ్చిన అమరవీరులకు, ఉద్యమకారులకు శతకోటి వందనాలు తెలియజేస్తూ, రెవిన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి తెలంగాణ అమర వీరులకు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




చర్ల జూన్ 2 (నిజం చెపుతాం)బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ పార్టీ సీనియర్ నాయకులు పోలిన రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చర్ల టౌన్ లో జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాము మండల మహిళా ఉపాధ్యక్షురాలు సౌజన్య మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్ కుప్పాల నిరంజన్ పార్టీ సీనియర్ నాయకులు పోలిన రామచంద్రరావు దొడ్డి సూరిబాబు తోటపల్లి మాధవరావు గొర్ల రాజబాబు ఏనుటి జనార్ధన్ దినసరపు భాస్కర్ రెడ్డి బత్తుల వీరన్న పంజా రాజు తడికల బుల్లేబ్బాయి తెల్లం లక్ష్మీనారాయణ కారం కన్నారావు ఎడ్ల రామదాసు బీర జయమ్మ రాట్నల శ్రీరాంమూర్తి కట్టం కన్నారావు సంతపురి సతీష్ తూమ్ విజయ్ దుర్గాప్రసాద్ (పండు)గంపల రమేష్ యన్నమూరి సృజన్ గాదంశెట్టి కిషోర్ కుక్క దప్పు సాయి గుంమ్మల నరేంద్ర గుంమ్మల ముత్యాలు మెంతుల నాగరాజు మైప వెంకటేశ్వర్లు సిద్ది సంతోష్ సిద్ది కిరణ్ ఆర్ఎంపి రాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పాలేరు, జూన్ 2 ( నిజం చెపుతాం న్యూస్ )జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ముదిగొండ మండలం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఆఫీస్ ఇంచార్జ్ దేవరపల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో వారు జాతీయ జెండాను ఎగరవేసి, ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 65 సంవత్సరాలుగా తెలంగాణ పరిసర ప్రజలు సాగు నీరు లేక, తాగునీరు లేక, ఉద్యోగం, ఉపాధి లేక, ఎందరో మహానుభావులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, సామాన్య ప్రజలు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన పోరాటం కొరకు తమ ప్రాణాలను బలిగా పెట్టి, ఉవ్వెత్తున ఉద్యమ సాగే సమయంలో తెలంగాణ యొక్క ప్రజలు పరిస్థితులను గమనించి మనం పడుతున్న అరిగోస కల్లారా చూసి, చెవులారా విని, ఎంతో సహృదయంతో మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసి, ఇచ్చిన తల్లి, మన శ్రీమతి సోనియా గాంధీ కి మన తెలంగాణ రాష్ట్రం తరపున వారికి



ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని, మరియు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలం మరియు మండల పరిసరాల గ్రామాల నుండి మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




## - ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి: బీపీ నాయక్

బోనకల్: జూన్ 2, నిజం చెపుతాం:మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలతో కలిసి బీపీ నాయక్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాజీ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ శుభ సందర్భంలో మన రాష్ట్రం యొక్క సంస్కృతి, చరిత్ర, ప్రజల ఐక్యతను గుండెల్లో నింపుకుందాం. తెలంగాణ అభివృద్ధి, సౌభాగ్యాలతో సరికొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జెంటిల్మెన్ అగ్రిమెంట్, ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వంటి పలు కీలక ఘట్టాలను తెలియజేశారు. మలి దశ లో సకలజనుల సమ్మె, వంట వార్పు, రైలు రోకో లాంటి సబ్బండ వర్గాల కృషిని, ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థుల పోరాటాలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి సహకరించిన మర్రి చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం, కెసిఆర్ లాంటి ఉద్యమకారుల కృషిని గుర్తు చేశారు.ఎంతోమంది అసువులు బాసిన విద్యార్థులను విద్యార్థి నాయకులను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. చట్టబద్ధంగా నాలుగు కోట్ల మంది ప్రజల యొక్క కలలను నిజం చేసిన తల్లి సోనియమ్మని ప్రత్యేకంగా కొనియాడారు. అనితర కష్టసాధ్యమైన విద్యార్థి యొక్క బలిదానాలను, తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కచ్చితంగా కావాల్సిందేనని యూపీఏ ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రం సిద్ధించినందుకు యావత్ తెలంగాణ లోకం మొత్తం సోనియాగాంధీకి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, సిపిఎం పార్టీ గ్రామ అధ్యక్షులు ఉ ప్పర శ్రీను, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు వేణు గోపాల్, మల్లెల ఉపేందర్, గంగుల గోపి,గుగులోత్ చందు,గంగుల శ్రీను, అరుణ్, ఆత్మకూరీ నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ

బోనకల్ జూన్ 2 నిజం చెపుతాం:బోనకల్ గ్రామానికి చెందిన మధిర నియోజకవర్గం గాంధీ పదం కన్వీనర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరావు గత సంవత్సరం జూలై 8 వ తారీకు న రోడ్డు ప్రమాదం జరగా, సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా, 40,500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనది, బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ ఆఫీస్ నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, నూతనంగా ఎన్నుకోబడిన బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, సీనియర్ కాంగ్రెస్



నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, బోనకల్ శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు

# సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక చంద్రశేఖర్ జెండాను ఆవిష్కరించారు

జూన్ 2 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు మండలకేంద్రంలో సీనియర్స్ (ప్రెస్ క్లబ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద ప్రెసిడెంట్ కొలిపాక చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో



జర్నలిస్టు మిత్రులు గుండా సత్యనారాయణ,బాపట్ల మురళి,తంబళ్ల పుల్లారావు, సబ్బతి శివ మూర్తి,సంగం నాగరాజు,నల్లగట్ల దిలీప్ కుమార్,బండి సత్యనారాయణ,షేక్ బుడెన్ పాష,ఉసికళ రమేష్ అన్నవరపు జస్వంత్ కుమార్, చాపల మడుగు నరసింహారావు,గోగుల వెంకటేశ్వర్లు,కాసిమల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తుల సంఘంలో 30 కుటుంబాలు చేరిక



**- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం(టి ఆర్ వి ఎస్) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తెలంగాణ రజక ృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు రజక ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం సీతారామపురం మరియు గొల్లగూడెం గ్రామాల 30 రజక కుటుంబాలు రజక వృత్తిదారుల సంఘంలో చేరడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా అక్కినపల్లి నారాయణ, అధ్యక్షునిగా సైదులు, కార్యదర్శిగా నాగేంద్ర బాబు, ట్రెజరర్ గా నరేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెంకన్న, రాజు, గణేష్ నియమించడం జరిగింది. జిల్లాలో రజకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ముదిగొండ రాంబాబు నాయకత్వం నచ్చి ఈ సంఘంలో చేరామని, ఈరోజు నుంచి రజక వృత్తిదారుల జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు ఆధ్వర్యంలో పనిచేస్తామని రజక కుటుంబాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రజకులపై ఎవరైనా ఎటువంటి దాడులు చేసిన, దూషణలు, దౌర్జన్యాలు, అగ్ర కులాల పెత్తందారులు దాడులు చేసిన, కుల వివక్షతతో ఇబ్బందులు పెట్టిన చూస్తూ ఊరుకునేది లేదని, కుల దూషణలు ఎక్కువ అయ్యాయని, మా రజకుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇందిరమ్మ ఇండ్ల పథకం, మత్స్య కార సొసైటీలో, రాజీవ్ యువ శక్తి పథకంలో రజకులకు ప్రత్యేక కోటా కేటాయించాలని, కామారెడ్డి డిక్లరేషన్లో వ్యక్తిగతంగా 10 లక్షలు, సొసైటీకి 30 లక్షలు రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని రజకులపై అగ్రకుల పెత్తందారుల దాడులు,దౌర్జన్యాలు, వ్యక్తిగత కుల దూషణలు, ఎక్కువయ్యాయని వాటిని అరికట్టాలంటే రజకులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని,50 సంవత్సరాల నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని, జిల్లాలో ఇప్పటికే శాంక్షన్ అయిన ధోబి గార్డెన్ వెంటనే నిర్మాణం చేపట్టాలని, ప్రతి మండల హెడ్ క్వార్టర్లలో ఒక ధోబి గార్డ్ నిర్మాణానికి స్థలం కేటాయించి రజకులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరినాథ్ బాబు, ప్రభ, తాటికొండ రాజు, ప్రశాంత్, నవీన్, నగేష్, ఐతంరాజు రాజు, వెంకటేశ్వర్లు, మధు, కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట,జూన్-02(నిజం చెపూతాం): అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్ను నిర్మించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈ మోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాను పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి , ఎమ్మార్వో భగవాన్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , పిఎసిఎస్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు , మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ ,జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమని , ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అన్నపురెడ్డి పల్లి, -02(నిజం చెపూతాం) :అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరాతి సమేత బీరప్ప స్వామివార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట,జూన్-02(నిజం చెపూతాం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ రోజు అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారుక్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

చందుర్తి జూన్ 2(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం

**- ప్రవీణ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు**

ఏదుల మండలం నిజం రిపోర్టర్ జూన్ 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జెండా పండుగకు హాజరైన ఏదుల మండల టిఆర్ఎస్ నాయకులు, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, చింతకుంట శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల కుంట కాలనీ స్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అశ్వారావుపేట, జూన్ -02(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పరిధిలోని తిరుమల కుంట గ్రామపంచాయతీలో గల తిరుమల కొండ కాలనీ స్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం కృష్ణవేణి మరియు స్కూల్ పిల్లలు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ప్రజలు భారీగా పాల్గొన్నారు



# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

కల్లూరు జూన్ 02(నిజం న్యూస్)అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు తెలంగాణ ప్రజలంతా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో గ్రేడ్ వన్ కార్యదర్శి గుండగోని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు, యువకులు ప్రాణాలు అర్పించారని, వారి ప్రాణం త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొట్లాడి తెలంగాణ సాధించామని మలిదశ ఉద్యమంలో విద్యార్థుల మరణాలు చూసిచలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ వచ్చిందని, ఈ ఉద్యమాల్లో ఎందరో బిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి అమరవీరులకు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర



ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,దారా రంగా, దామాల సురేష్ బాబు,బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు,ఎనుముల రాము,తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు,ఉస్మాన్,ఖాలీద్, ఎస్ కె బాజి,పొన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరీన రోజు

**- జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం**

**- మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

బోనకల్, జూన్ 2. నిజం చెపుతాం:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల అధికారులు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ బోర్డర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు,అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కదారి విజయ్ భాస్కర్ రెడ్డి,తహశీల్దార్ కార్యాలయం నందు,తహశీల్దార్ మద్దెల రమాదేవి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వెంకన్నతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో ఆర్ రమాదేవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్,మైథిలి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కిలారీ సురేష్,టీడీపీ కార్యదర్శి కొంగర జగన్,వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు షేక్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ రమేష్,సూపర్డెంట్,ఎపీఓ క్రిష్ణకుమారి,యుడిసీ,జూనియర్ అసిస్టెంట్స్ పాసంగులపాటి కోటేశ్వరరావు,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బూత్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి జూన్ 2(నిజం న్యూస్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ బూత్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయాపతక ఆవిష్కరణ చేసిన బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "ఆర్థికంగా, సామజికంగా తెలంగాణ అనేక సంవత్సరాలు దోపిడీకి గురైందని, అనేక మంది త్యాగాధనులు జీవితాలు పోరాటాలతోనే ముగిసిన చరిత్ర తెలంగాణ ప్రాంతానిదని, స్వరాష్ట్ర సాధనకోసం కొన్నివేలమంది ప్రాణాలని తృణప్రాయంగా అర్పించిన గొప్ప చరిత్ర తెలంగాణ రాష్ట్రానిదని"అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మార్త రాజు,గుగ్గిళ్ల సాగర్, వెంగల వెంకటేష్,పొంచెట్టి సాయి, లింగంపల్లి జాలందర్, మర్రి ప్రశాంత్, సరిపల్లి సాయి, ఒట్టేల



గంగాధర్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, రాజూరి సాయి, రాజూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు

వేములవాడ జూన్ 2 (నిజం చెపుతాం)దేవాదాయ శాఖ కమీషనర్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కుచెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణమండపములో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వాదం అందించగా, అనంతరం ఈ వో కే. వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వారి



వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**



ఏదుల మండలం రిపోర్టర్ 02 జూన్ (నిజం చెపుతాం)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏదుల మండల కేంద్రంలో ఏదుల గ్రామపంచాయతీ దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ దగ్గర జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొగిలి ఆంజనేయులు,దాసరి జానకి రాముడు, కాటమోని పరుశ రాముడు, కొమ్ము నాగయ్య, మాల బాలస్వామి,అంగన్వాడి టీచర్స్, ఆయ వర్కర్స్, గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

# వెల్టూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దమందడి మండల రిపోర్టర్ జూన్ 2( నిజం చెపుతాం) పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేకాధికారి వెంకటస్వామి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా.. గ్రామ ప్రత్యేక అధికారి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ. ఎందరో మహానుభావుల పోరాటాలు త్యాగాలతో, సుదీర్ఘ పోరాట అనంతరం 2014లో తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి , మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, ఎంఈఓ బాణం విష్ణు, దిండు రవీందర్,గుండెల ఆంజనేయులు,ఇరికిచెట్టి ఆంజనేయులు, వడ్డే శేఖర్,కుమ్మరి కొండన, అశోక్ (చిట్టి) నాగభూషణ్,శివానంద,మిల్లర్ రాజు, నూనె హనుమంతు,చందు రెడ్డి,కావలి వెంకటయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం...

**- ఏదుల మండలం ఎమ్మార్వో మల్లికార్జున్**



ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 02 నిజం చెపుతాం గేదెల మండల కేంద్రంలో నేడు తాసిల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా పండుగ జరుపుకోవడం జరిగింది. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి అధికారుల అందరితో కలిసి జండా ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం నందు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, గిర్దావరి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిల్ విండో ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం



**- ప్రవీణ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు**

ఏదుల మండలం నిజం రిపోర్టర్ జూన్ 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జెండా పండుగకు హాజరైన ఏదుల మండల టిఆర్ఎస్ నాయకులు, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, చింతకుంట శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను సన్మానించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ ప్రీతం కి సాదరంగా స్వాగతం పలికిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై

# ఉద్యమకారుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అదేశాల మేరకు ఈ సందర్భంగా మలిదశ ,తొలిదశ ఉద్యమకారులకు స్మరించుకుంటూ వనపర్తి జిల్లా కేంద్రం లోని స్థానిక ఉద్యకారుల్లో ఒకరైన కీర్తి శేషులు హొదేకార్ నర్సోజీ సతీమణి లక్ష్మి బాయ్ ని, ఎంఏ లతీఫ్, నిరంజన్ అలీ, ఏఆర్ గౌడ్, లవకుమార్ చారి, బోయ మురళి,గోపాల కృష్ణాగారు లను శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐజిల్లా నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటం,.తెలంగాణ నేల ఆరాటం ,వందలాది యువత ఆత్మ బలిదానం కలిపితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాక్షాత్కారం,మన తెలంగాణ మట్టి పోరాట స్పూర్తితో రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ త్యాగం చేసినా ఎంతోమంది అమరుల ఆకాంక్షలబి సాధన కోసం ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం సాధ్యమైనది. సోనియమ్మ సాకారం తో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు నాలుగు కోట్ల ప్రజల







స్వప్నమైన తెలంగాణ రాష్ట్రన్నీ సాధించిన రోజు ఈరోజు, 10 యేళ్ల అహంకార దాష్టికానికి ప్రజలను విముక్తి చేసి స్వస్తిపలికి ప్రజాపాలన కొనసాగిస్తున్న మన ప్రియతమా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞులు. 2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ తెలిపారు. ఈ క్రమంలో పారదర్శకమైన పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న ఆంకాక్షను వ్యక్తం చేశారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ఎల్లపుడు అండగా ఉంటది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు కోట్లరవి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్,గంధం కుమార సంగక్కర ,అనిల్, ఎంజీ నబీల్ దిలీప్,కిరణ్, పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఇచ్చింది తెలంగాణ తల్లి సోనియమ్మ

**- అమరవీరులకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ దయ్యాల పార్టీ**
**- తెలంగాణ రాష్ట్రానికి జాతిపిత ఎప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ సారే..**
**- వనపర్తిలో నిర్మించి తలపెట్టిన ఐటి టవర్కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టనున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్02 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి గౌరవించుకున్న ఎమ్మెల్యే,అమరవీరుల స్తూపం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తుఎగిసిన ఉద్యమంలో అమరులగా నిలిచిన అమరవీరులను, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసింది బీఆర్ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుతెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూగత 60 సంవత్సరాలుగా తొలి, మలిదశ ఉద్యమాలలో పాల్గొని ఎంతోమంది తెలంగాణ వాదులు, విద్యార్థులు అమరులయ్యారని, రాష్ట్ర సాధనకై అమరులైన కుటుంబాలను ఉద్యమకారులను నమ్మించి వంచించింది టిఆర్ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమం లోమార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి



కృష్ణయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఉద్యమకారులు యోగానంద రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మహమ్మద్ లతీఫ్, రాజశేఖర్ రెడ్డి, మన్సూర్ ఆలీ, చీర్ల సత్యం సాగర్, ఎండి కాజా, కూరగాయల రవి, ఏఆర్ గౌడ్, దేవన్న నాయుడుతో పాటు పలువురు ఉద్యమ కారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ ప్రీతం అన్నారు. సోమవారం జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం హాజరయ్యారు. ముఖ్యఅతిథితోపాటు వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ముఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా యంత్రాంగం తరుపున ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జయ జయ హే తెలంగాణ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ





దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏళ్ళు నిండాయని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే గృహజ్యోతి కల్పించినట్లు తెలిపారు. భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి రాష్ట్రంలో భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా ప్రభుత్వం పెట్టబడులను సాధించిందన్నారు. హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరీమణుల పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**- 300 మందికి కంటి పరీక్షలు**
**- బి.ఆర్.ఎస్ సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**
**- జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో 20వార్డ్ అభయ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు, వృద్ధులు పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం స్ఫూర్తిగా కంటి వైద్య శిబిరం వినియోగించుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు, పేద ప్రజలను దృష్టి లో పెట్టుకొని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజి కౌన్సిలర్స్. ఉంగుళం తిరుమల్, కంచ రవి, వసంత, రహీం, గులాం ఖాదర్, ఎర్రశ్రీను, ఇమ్రాన్ బిన్ అలీ, వార్డు అధ్యక్షులు కాలూరి రవి,యూత్ అధ్యక్షులు సూర్యావంశం గిరి, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, మండల



యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, డేగ మహేశ్వర్ రెడ్డి,వెంకటేష్, అలీం, సయ్యద్ జావీద్, అఫ్రోజ్, నల్లబోతుల నరసింహ, క్రాంతికుమార్, నంస శంకర్ బుచ్చి బాబు, అరుణ్ వాల్మీకి, ప్రణీత్ వాల్మీకి, జాషువా, భాను యాదవ్, శ్రవణ్ కుమార్, ఉదయ్, కురుమూర్తి,అన్నపూర్ణ, యస్ రాధా అలివేలు, శామీమ్, చిట్టెమ్మ, అంజనమ్మ, బాలమ్మ, మణెమ్మ, గిరమ్మ, శంకరమ్మ, వెంకటమ్మ, గోకం శివ, బెక్కరి రాము మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను సన్మానించిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం కి సాదరంగా స్వాగతం పలికిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై జాతీయ జెండాను ఎగురవేసి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.

# మహనీయుల పోరాటాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 02 (నిజం చెపుతాం)జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీజిల్లా ప్రజలకు, పోలీసులకు, రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ. మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్ట్రం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 08:45 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సం.రాలు పూర్తిచేసుకుందన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేయాలని సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో వనపర్తి జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బంది ని జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, నరేష్ స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



రామగుండం జూన్ 2, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి,తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ.. తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.అయన ఈ సందర్భంలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది.ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా..పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం,అని వెల్లడించారు అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి అందరు భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేదికపై స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,పార్టీ కార్యకర్తలు,సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

# కొత్తగూడలో స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు .**





కొత్తగూడ మండల రిపోర్టర్ అలువాల శ్రీనువాస్ జూన్ 2 (నిజం న్యూస్)మండలంలోని కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు తదానంతరం వారు మాట్లాడుతూ జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అసాధ్యభావనను, సుసాధ్యం చేసిన శుభదినం.స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూఅరాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి,కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ విజయ రూప్సింగ్ ఎక్స్ ఎంపీపీ %ద% జిల్లా ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత ఎక్స్ జెడ్పిటిసి.బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.ఇర్ప రాజేశ్వర్ మండల అధికార ప్రతినిధి.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా. కే దాసుప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.బోడ ఈరయ్య నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు.కట్రోజు భిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు.శిరబోయిన సాయి యాదగిరి కిరణ్. మెకానిక్ కృష్ణ. జితేందర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 2: ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. పిల్లకెల్లగా సాగిన తెలంగాణ ఉ ద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థికవృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉ oటుందని అక్కడున్న వారితో ఎమ్మెల్యే ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆదేవిధంగా, మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే. పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బందికి, రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు..





రామగుండం ఆర్ సి జూన్ 2,(నిజం న్యూస్) పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా,రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా..రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు,కార్యాలయ అధికారులకు,సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది.సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ,శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని,తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో..తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి,ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి, పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ..సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యత లో ఉ oది దానిలో భాగంగా..షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.పోలీసులు నిరంతరం శాంతిభద్రతల కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు.మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది.భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా,అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది.తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది.అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుంది.ప్రజలలో పోలీస్ పై ఒక మంచి భావన ఏర్పడింది.గంజాయి నిర్మూలనలో భాగంగా.. డ్రగ్ కంట్రోల్ టీమ్ లనీ ఏర్పాటు చేసి అక్రమ రవాణా,సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ,సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సీపీ ఆకాంక్షించారు.2024 సంవత్సరంలో గ్రూప్-1,గ్రూప్-%×××% సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియల అమలులో పోలీస్ నోడల్ అధికారిగా టీ జీ పీ ఎస్ సీ పరీక్షలకు పోలీస్ వైపు నుండి,మొత్తం ఇన్చార్జ్గా అధికారులకు మార్గనిర్దేశం చేసిన పనితీరు,విధులను గుర్తించి టీ జీ పిఎస్ సి కమిషన్ చైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ లకు,లకు సిపి చేతుల మీదుగా.. ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్,సురేందర్,ఏవో శ్రీనివాస్,సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు,సూపరింటెండెంట్ లు,ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ నయమవుతుంది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్, రవి రాథోడ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 2,( నిజం చెప్తాం న్యూస్),క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే పూర్తిగా క్షయ వ్యాధినయమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక సబ్ జైలు%జూ% లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటుపడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం ఛాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉ న్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధిగ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిక్షయ పోషణ యోజన కింద క్షయవ్యాధిగ్రస్తునిగా గుర్తించినట్లయితే వారికి నెలకు ₹1000 చొప్పున పోషణ నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్ లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపరింటెండెంట్ భిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ సర్కార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీబీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు గుర్తింపు...



రామగుండం ఆర్ సి జూన్ 2,( నిజం న్యూస్) తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన,పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని అభినందించిన సీపీతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, విధి నిర్వహణలో..అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత,సేవా పతకాలను ప్రకటించింది.ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని,పెద్దపల్లి జోన్ డిసిపి పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకం కు ఎంపిక కావడం జరిగింది.పెద్దపల్లి డీసీపీ రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో..పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా..తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని సీపీ అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ లో అంకితభావంతో,నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు.ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి,పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో..ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు..

రామగుండం ఆర్ సి జూన్ 2,( నిజం న్యూస్)వేడుకలలో..పాల్గొన్న, రామగుండం ఎమ్మెల్యేతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని,పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో.. నిర్వహించిన అధికారిక వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నేరెళ్ల శారద,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఐ.ఏ.ఎస్.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గ్రంథాలయ చైర్మన్,ఇతర ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారుఈ సందర్భంగా..ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన, అమరవీరుల త్యాగాలను స్మరించారుతెలంగాణ ఉద్యమం మన సమిష్టి శక్తిని,ప్రజల దృఢ సంకల్పాన్ని ప్రతిబింబించే ఉద్యమంగా చరిత్రలో నిలిచిపోతుంది,అని పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాన్ని అభివృద్ధి



ప్రధాన ధ్యేయంగా ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా..అర్హులైన వారికి రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తోంది.అభివృద్ధి, అవకాశాలు గ్రామీణ స్థాయికి చేరేలా చర్యలు కొనసాగుతున్నాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో..జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు,





నాయకులు విద్యార్థులు, సాంస్కృతిక బృందాలు మరియు విశేష సంఖ్యలో..ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమంలో జాతీయ గీతాలాపన,వందనం, అమరవీరులకు నివాళులు,తెలంగాణ గీతాలాపన,సాంస్కృతిక ప్రదర్శనలు,విద్యార్థుల ప్రదర్శనలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.

## రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలియజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

**- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి.జూన్02, (నిజ%శీ%చెపుతం న్యూస్).మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించిన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి,అనంతరం ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళ్తున్నాం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం భూ–భారతి చట్టం, విద్యార్థుల కోసం ఇటీవలే నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారు. సుమారు 55,000 ప్రభుత్వ ఉద్యోగాలు, యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేంట. కృషి చేస్తున్నాన్నారు.ప్రత్యేకంగా మన మహబూబాబాద్ నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు .పార్టీలకు అతీతంగా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా చూస్తున్నానని, నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా 24/7 కష్టపడి పని చేస్తున్నామని, నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి



అండగా నిలవాలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు,అన్ని సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్ ఎస్ సి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



– సీరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (నిజం చెప్తా %శీ% న్యూస్). తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ కొత్తూరు సి పాఠశాలలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులను సోమవారం సన్మానించి మెమొంటో అందజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్తూరు సి పాఠశాల వరుసగా రెండో విద్యా సంవత్సరం కూడా 100 శాతం ఫలితాలు సాధించిందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని రకాల ఉచిత సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ప్రభుత్వం నుండి ఉచితంగా పార్టీ పుస్తకాలు నోట్ బుక్ లు దూర ప్రయాణం నుండి వచ్చే విద్యార్థులకు బస్సు చార్జీలు మధ్యాహ్న భోజన సదుపాయము వారంలో మూడు రోజులు గుడ్లు మంచి పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలాగా విద్యార్థుల ను తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సీరియల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్ కోరారు.

## చెన్నారావుపేట మండల కేంద్రం లో భారీ ఎత్తున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 2(నిజం న్యూస్బీ ఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారు,బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి ఆదేశానుసారం %�d% గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండును ఎగరవేశారు.బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి బాల్నే వెంకన్న.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ బాల్నే వెంకన్న గారు మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాలన్న స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగించారని,ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం గత కెసిఆర్ గారి ప్రభుత్వంలో దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు.గత కెసిఆర్ గారి ప్రభుత్వం పదేళ్లలో అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో:మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్. నూతన సొసైటీ చైర్మన్ చింతకంది వంశీ.మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య.మండల నాయకులు తుటి శ్రీను.మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య.అనుముల కుమారస్వామి.మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ గఫర్,కుసుమా నరేందర్. కందకట్ల సాంబయ్య,కొండవీటి ప్రదీప్ కుమార్.సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,భానోత్ హరినాయక్ ,విజయరామ రాజు.నామిడ్ల సురేష్.మూడు రమేష్. సాధు నర్సింగరావు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,కందికొండ విజయ్.ములుక సాంబయ్య కవి,బుర్ర సుదర్శన్.గుర్రం రవి.దేవ్ సింగ్.భూక్య శ్రీను.బోడ రవి నాయక్.మంద చిన్ను.రమేష్.జంగిలి కిరణ్ సతీష్,ముఖ్య



నాయకులు.మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,మాజీ సర్పంచ్లు,మాజీ ఉపసర్పంచ్,మాజీ వార్డ్ మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం సెంటర్లోని జాతిపిత మహాత్మా గాంధీ



విగ్రహానికి నివాళులర్పించిన "సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సేల్ తెలంగాణ స్టేట్ ఇన్చార్జి," సీనియర్ కాంగ్రెస్ నేత, ఇల్లందు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు, రావూరి రామచంద్రయ్య. అనంతరంజై తెలంగాణ అనే నినాదంతో మారు మోగించిన బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు.రావూరి కార్యకర్తలతో కలిసి జండా ఆవిష్కరించారు. అనంతరం రావూరి మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ%శీ% జరుపుకుంటున్న%శీ%దుకు గర్వంగా ఉంద ని, ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితం ఫలించినందుకు తెలంగాణ సమాజానికి, అన్నదమ్ములకు, అక్క చెల్లెళ్లకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులతో హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. తదనంతరం బయ్యారం తహసీల్దార్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు, రావూరి రామచంద్రయ్య.

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 2(నిజం న్యూస్)**

నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అరువది ఏళ్ల ఆరాటం ప్రజల ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ అమరవీరుల పోరాటం ఫలితంగా కీర్తిశే,చిన్నమ్మ సుష్మా స్వరాజ్ గారి వంటి ఎందరో మహనీయులు యోగ దానంతో స్వరాష్ట్రమై పులకించిన పుడమి తల్లి నా తెలంగాణ ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం అలుపెరగక సాగిన సమరంలో శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం మరెందరో విద్యార్థుల పోరాటంతో అవతరించిన రాష్ట్రం నా తెలంగాణ..తెలంగాణ పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారికి గణ నివాళులర్పిస్తున్నాము.



## జిల్లాలో ఘనంగా జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవం







మహబూబాబాద్ జూన్ 2 టౌన్ రిపోర్టర్ ప్రవీణ్ (నిజం చెప్తాం న్యూస్ )తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపానికి నివాళు లర్పించి, కలెక్టరేట్లో జాతీయ జెండా ఆవిష్కరించినప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,వేడుకల్లో పాల్గొన్న , డీఎఫ్ఓ విశాల్, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు. సిబ్బంది ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు అని వారు ప్రసంగించడం జరిగింది పదవ తరగతి లో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సన్మానించారు ఇలాగే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలను కొంతమంది రైతులకు పంపిణీ చేయడం జరిగింది రైతులు ఎవరు కల్తీ విత్తనాలు కొని నష్టపోవద్దని ప్రభుత్వము నాణ్యమైన విత్తనాలు మీకు అందిస్తుందని వారు భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా భారతదేశ సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం తెలంగాణ రాష్ట్రం యొక్క కలను కూడా ప్రదర్శించడం జరిగింది జరిగింది ప్రభుత్వ విప్ మరియు డాక్టర్ మురళి నాయక్ జిల్లా కలెక్టర్ ఎస్పీ, తదితర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం







**- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలి..**
**- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య**

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం జూన్ 2: అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం మన ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర అవతరణ దినోత్సవ ముఖ్య అతిథి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ముఖ్య అతిథి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం పెట్టి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ముఖ్య అతిథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ముఖ్య అతిథి మాట్లాడుతూ.. శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. జై తెలంగాణ.. ఇది నినాదం కాదు.. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం, అజరామరం.. వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ, ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలర్పించారన్నారు. బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా అమరవీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర సాధన కోసం అసలు బాసిన అమరుల కుటుంబ సభ్యులను అతిథిచే శాలువాలు కప్పించి సత్కరించారు. రైతులకు మేలు రకం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, అక్కడున్న వారిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. భూపాలపల్లి లోని కేజీబీవీ, బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, సెయింట్ పీటర్స్ హై స్కూల్, సన్ వ్యాలీ హై స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు సైతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథుల చేతుల మీదుగా చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. అనంతరం కలెక్టరేట్ ఐడీవోసీ లో ఏర్పాటు చేసిన హై టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్లోబల్ మైండ్స్ స్కూల్స్ లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 2: భూపాలపల్లి కేంద్రంలో ఎస్ బీఐ పక్కన గ్లోబల్ మైండ్స్ స్కూల్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న భారత జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి గత 22 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన యాజమాన్యం చే నిర్వహించబడుతున్న గ్లోబల్ మైండ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ భూపాలపల్లిలో 2025- 26 విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ ప్రాంతాల బ్రాంచెస్ నుండి వచ్చిన ఉపాధ్యాయ బృందం అనేక హంగులతో వివిధ విద్యా ప్రమాణాలతో ప్రచారం హోరెత్తిస్తున్నారు. సామాన్య కుటుంబాలకు ఉన్నత విద్య అందించడమే లక్ష్యం గా చైర్మన్ వట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే ధ్యేయంతో వివిధ ప్రాంతాల్లో మా విద్యాసంస్థలు నడుస్తున్నాయని సగర్వంగా తెలియజేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేసి పాఠశాల యొక్క లక్ష్యాలు, ఉద్దేశాలు తెలియజేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వి. బాలు నాయక్, శంకర్, రామకృష్ణ,అకాడమిక్ డైరెక్టర్ విజయ సారధి, డీన్ కళ్యాణ్ రామ్ తో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాఎస్పీకార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, జూన్ 2,( నిజం చెప్తా%శీ% న్యూస్,).తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 2: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ తెలంగాణ తల్లి చిత్రపటానికి మరియు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గార్లకు పూలమాలను అలంకరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తదనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో పాఠశాలలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కొట్లాడి నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని, దానిలో భాగంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి ఒక్కరు తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

**వేలేరు జూన్ 2(నిజం న్యూస్ )**

హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేలేరు మండలం తహసీల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో కోమి జాతీయ జెండాను ఎగరవేశారు. వేలేరు మండల పోలీస్ స్టేషన్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఎస్సై సురేష్, మండల ప్రజా పరిషత్ లోని ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న జాతీయ జెండాను ఎగరవేశారు, ఎమ్మార్వో కొమి జాతీయ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ అమరవీరుల యొక్క త్యాగాలను స్మరించుకుంటూ వారి విశిష్టతను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాపన కొరకు పాటు పడిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## గిరిజన సంక్షేమమే ఐటీడీఏ లక్ష్యం



ఏటూరునాగారం (నిజం చెపుతాం) జూన్ 2:ఏటూరునాగారం లోని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజనులను అభివృద్ధి చేయడమే ఐటీడీఏ లక్ష్యమని పీవో చిత్రా మిశ్రా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఐటీడీఏ 50 వసంతాల సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పీవో పాల్గొని మాట్లాడారు. గిరిజన విద్యాసంస్థల్లో ఉన్న మేజర్, మైనర్ మరమ్మతులకు రూ. 8 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ నిధుల ద్వారా ధర్మవరం, లింగాల తిమ్మాపూర్, రామన్నగూడెం, కోడిసెల మిట్ట, బర్లగూడెం, బయక్కపేట, జంగవానిగూడెం తిమ్మాపురం గ్రామాల్లోని సబ్ సెంటర్లను రూ.1.44 కోట్లతో మరమతులు చేస్తున్నట్లు వివరించారు.ఆర్టికల్ 275 పథకం కింద నర్సంపేట లోని కురవి లో అడిషనల్ డార్మటరీ బ్లాక్ కు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సంతోష్, స్టాటిస్టికల్ ఆఫీసర్ సురేష్ బాబు, డిప్యూటీ డీఎంహెచ్వో క్రాంతి కుమార్, అకౌంట్స్ మేనేజర్ నర్సింగ్, ఏటిడిఓ క్షేత్రయ్య, డిప్యూటీ తాసిల్దారులు అనిల్ కిషోర్, పేసా కోఆర్డినేటర్ ప్రభాకర్, జియాలజిస్ట్ కిషోర్ ఏసీఎంఓ వాగ్య నాయక్, జి సి డి ఓ సుగుణ, ప్రాజెక్టు మేనేజర్ మహేందర్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- అమరుల త్యాగాలను స్మరించుకుందాం**
**- డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్**
**- ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం**





నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి జూన్ 2 (నిజం న్యూస్)అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు.సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించిజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారనికోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు.అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా...

**- జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్.2, (నిజం చెప్తా%శీ% న్యూస్).జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ, ఆయిల్ ఫెడ్ ఆద్వర్యంలో నేరడ, తట్టుపల్లి, ఆలేరు, వీరాపురం తదితర గ్రామాలలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా సోమవారం నిర్వహించి, ఆయిల్ పామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ, బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని , మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-% ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని, గడప గడపకు ఆయిల్ పామ్ సాగు పెరిగిన పామాయిల్ గెలల ధరలు %-% ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/- ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయమని నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యంమని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని ప్రతి రైతుకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆయిల్ పామ్ రైతులు సత్యపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, సత్యనారాయణ , పలువురు అధికారులు జినుగు మరియన్న జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి, ఉద్యాన అధికారులు శాంతి ప్రియ, శాంతి ప్రియ దర్శిని, మానస, బిందు సేద్య ఇంజనీర్ డి. రాజ కిశోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, అఖిల్, పునీత్ %ు% బిందు సేద్య జిల్లా ప్రతినిధులు అశోక్, శంకర్, కారంత్, తదితరులు %ు% రైతులు పాల్గొన్నారు.

# ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్-1972 పై విస్తృత ప్రచారం కల్పించాలి..




### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి):మత్తు పదార్థాలు నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఫోర్స్‌మెంట్)కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు నివారణ, సహాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్స్, టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. డ్రగ్స్ పై నిఘ, నియంత్రణ కోసం ఈగల్ డిపార్ట్మెంట్ పనిచేయడం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన తెలిపారు.



# రాజకీయాలకు నిలయంగా మారుతున్న పుణ్యక్షేత్రాలు

### - బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా

మచిలీపట్నం,జూన్ 2,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోపవిత్రమైన పుణ్యక్షేత్రాలను స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఆరోపించారు.తిరుమల తిరుపతిలో ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనలు కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే పుణ్యక్షేత్రాల్లో జరుగుతున్న అన్యమత ప్రచారాలకు తోడు రాజకీయాలకు పుణ్యక్షేత్రాలు కేంద్ర బిందువుగా మారటం సిగ్గు చేటని ఆరోపించారు.తిరుమలలో ఇటీవల క్యూ లైన్ లో టిటిడి కి వ్యతిరేకంగా భక్తులు వినాదాలు చేయటం ,దాని వెనుక వైసిపి పార్టీ నాయకుడి హస్తం వుందన్న ఆరోపణలు రావటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.కావాలనే ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయటానికి కుట్ర జరిగిందన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయని అన్నారు.ముందు ఆందోళనలు చేసి,తరువాత నేను తప్పు చేశానని క్షమించాలని సదరు వ్యక్తి చెప్పటం వెనుక వైసిపి కుట్ర వుందన్న అనుమానాలు కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసారు.కూటమి ప్రభుత్వంపై నిందలు మోపటానికి పుణ్యక్షేత్రాలను వాడుకోవటం సిగ్గుచేటని



ద్వజమెత్తారు.పైగా భక్తులు చేస్తున్న ఆందోళను వీడియో తీసింది టిటిడి ఉద్యోగి అని అనుమానాలు వ్యక్త అవుతున్నాయని,అది కనుక నిజమైతే కనుక చట్ట ప్రకారం అతనిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం పుణ్యక్షేత్రాలను వాడుకోవటం అవమానకరమని అని దుయ్యబట్టారు.ఈ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా విచారణ చేసి , తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సంవత్సరం పూర్తయిన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరులో ప్రభుత్వం విఫలం

### - డిప్యూటీ సీఎం సంక్షేమ పథకాలు అమలు పై స్పందించండి.

కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇళ్ల స్థలాలు మంజూరు కే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ సామర్లకోటలో సోమవారం ఉదయం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నా కు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తయిన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలమైన సందర్భంగా పార్టీపరంగా ఉత్సవాలు జరుపుకున్న ప్రజల్లో అసంతృప్తిని కలిగించే విధంగా పాలన ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేని ఫెస్టివల్ ప్రకారం అర్హులైన పేద ప్రజలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమి మంజూరు చేసి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు లోన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం పూర్తి అయిన ఒక్క సంక్షేమ పథకం కూడా ఇప్పటివరకు పేద ప్రజలకు అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యాలు, డెలివరీలు ఆపరేషన్లు చేయించుకుని మంచానికే పరిమిత అయిన వారికి ఆసరా ద్వారా వచ్చే ఆర్థిక సహాయం అందడం లేదని, కుటుంబంలో యజమాని చనిపోతే ప్రభుత్వం తరఫున వచ్చే ఆర్థిక సహాయం కరువైందని, వివాహ కానుక ఇలాంటి క్లెయిమ్స్ ఎన్నెన్నో పెండింగ్లో ఉన్నాయని పెండింగ్ ఉన్న క్లెయిమ్స్ తక్షణమే పరిష్కరించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం గారు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుపై వాగ్దానం ఇచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన కార్మికుల సమస్యల పట్టవా, వారి ప్రమాదాలు కనబడడం లేదా, సంబరాలు కన్నా సంక్షేమ పథకాలు



అమలుపై స్పందించండి అని ఆయన అన్నారు. ఈ నిరసన ధర్నా అనంతరం ఎమ్మార్వో గారికి ఇళ్ల స్థలాల అప్లికేషన్లు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందిస్తూ ఇళ్ల స్థలాల వెబ్సైట్ ఓపెన్ అయిందని అర్హులైన పేద ప్రజలందరూ ఆన్లైన్లో అప్లికేషన్ నమోదు చేసుకోవాలని ఆయన బదులిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది రెడ్ల అర్జున్ రావు, మడగల రమణ, నమ్మి సత్యనారాయణ, బర్లంకి లక్ష్మీనారాయణ, దేవి అమ్మ, జ్యోతి, వెంకటలక్ష్మి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగుల పిల్లలకు విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ ఇవ్వాలి

### - డిఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్



ఆదోని జూన్ 02 నిజం న్యూస్ రిపోర్టర్ సోమవారం మండల పరిధిలోని ఉన్న ఆరేకల్ లో ఉన్న మహత్మ జోతిబా పూలే వెనుకబడిన బాలికల గురుకుల పాఠశాలను దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్ సోమవారం సందర్శించడం జరిగింది దివ్యాంగుడైన రాజు కూతురు కు అడ్మిషన్ ఇవ్వాలని కోరుతూ డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు కలిసి స్కూల్ ఉన్నతాధికారులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్ మాట్లాడుతూ 2016-వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ రాష్ట్ర, కేంద్ర పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో వికలాంగుల రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగుల పిల్లలకు విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎన్నో విద్యాసంస్థల్లో ఫీజు విషయంలో వికలాంగుల పిల్లలకు 50%సబ్సిడీతో అడ్మిషన్లు ఇవ్వవలసిందిగా చట్టం ఉన్నప్పటికీ దానిని అమలు పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, కావున ఇకనైనా ఈ విద్యా సంవత్సర ప్రారంభోత్సవంలో జరగబోయే అడ్మిషన్స్ విషయంలో రాష్ట్ర, కేంద్ర పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో వికలాంగుల రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగుల పిల్లలకు విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ ఇవ్వాలని విద్యాధికారులను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. లేని పక్షంలో వికలాంగుల రిజర్వేషన్ ప్రకారం కోర్టును కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు, కార్యవర్గ సభ్యులు ఎసోల్ల విశ్వనాథ్, జిల్లా కన్వీనర్ శాకం వెంకటేశ్, ఎమ్మిగనూరు మండలం కార్యవర్గ సభ్యులు వి నర్సింహులు, రాజశేఖర్, గుడికల్ కేషన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి...

### - పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.
### - అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.
### - సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని, జూన్ 02:-(నిజంన్యూస్ రిపోర్టర్ శంకర్)ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :-ఌ1 ఆదోని మండలం పార్వతాపురం గ్రామానికి చెందిన అయ్యన్నకు సంబంధించి సర్వే నెంబర్ 314/ఏ3 నందు 0.94 ఎకరాల భూమి కొనుగోలు ద్వార సంక్రమించినది. భూమి సంధించిన పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నది. ప్రస్తుతం సదరు భూమికి సంబంధించిన ఆన్లైన్ అడంగల్ నందు వేరే వారి పేరు నమోదు అయినది దయతో విచారణ చేసి నా యొక్క పేరును ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.ఌ2 ఆదోని మండలం కపటి గ్రామంలో సరైన వీధిలైట్లు సదుపాయం లేదని, అలాగే గ్రామంలో పారిశుధ్యం లోపించిందని దయతో విచారణ చేసి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన శంకర్ అర్జీ సమర్పించుకున్నారు.ఌ3 నా యొక్క కూతురు మహేశ్వరి పుట్టుకతోనే మూగ, చెవిటి మతిస్థిమితం కలిగి ఉన్నది దయతో దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని ఆదోని పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన నారాయణ అర్జీ సమర్పించుకున్నారుఆదోని పట్టణంలో వెంకటేశ్వర దేవాలయము నుండి బసవేశ్వర సర్కిల్ వరకు ఎటువంటి వీధి లైట్లు లేనందున రాత్రి సమయం ముందు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని దయతో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులైన దీపక్, ప్రకాష్ అర్జీ సమర్పించుకున్నారు.ఌఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి వసుంధర , డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్స్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డిఎల్డిఓ రమణ రెడ్డి, డిఎల్పిఓ నూర్జహాన్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ పద్మజ, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ







డిఎంహెచ్వో సత్యవతి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఉప తహశీల్దారు వలి భాష, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన పెద్దిరాజు




కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా షెడ్యూల్ కులాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) గా నూతనంగా నియమితులైన డీ.పెద్దిరాజు సోమవారం కాకినాడ ప్రగతి భవన్ లో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతల స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైలం ఈఓగా పని చేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బదిలీచేసింది.

# యోగ, ధ్యాన ప్రక్రియలను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా అనుసరించాలి

### -ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ.

కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి) శారీరక, మానసిక ఆరోగ్యం వెల్లివిరిసే సమాజ సాధనకు యోగ, ధ్యాన ప్రక్రియలను ప్రతి ఒక్కరూ నిత్య జీవన సరళిగా అనుసరించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ యార్లగడ్డ ధశరథ రామారావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉద్యమస్థాయిలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సమాచార పౌర సంబంధశాఖ, రెడ్ క్రాస్ సొసైటీ , ఆయుష్ జిల్లా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రాజాటాంక్ ఆవరణలోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో గత వారం రోజులుగా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతలు సోమవారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర విభాగం చైర్మన్ వై.డి.రామారావు ముఖ్య అతిధిగాను, ఆయుష్ జిల్లా విభాగం వైద్యాధికారి డా.ఎం.ఎస్.ఆలీ, జిల్లా సమాచార పౌరసంబంధ శాఖ డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున విశిష్ట అతిథులుగా హాజరై యోగా శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి వై.డి.రామారావు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఉద్దీపన చేసి మనిషి పరిపూర్ణ వికాసానికి యోగా, ధ్యాన ప్రక్రియలు దోహదం చేస్తాయన్నారు. కాకినాడలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రాజాటాంక్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగా కేంద్రం నిర్వహిస్తున్నామని, ఈ కేంద్రంలో ఎంతో మందిని యోగా మాస్టర్ ట్రైనీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వారం రోజుల పాటు రెడ్ క్రాస్ యోగ కేంద్రంలో శిక్షణ పొందిన జర్నలిస్టులను అభినందిస్తూ, సమయానికి తిండి, నిద్ర లేకుండా, నిత్యం వత్తిడితో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు యోగ, ధ్యాన ప్రక్రియలను నిత్యం కొనసాగించాలని కోరారు. జర్నలిస్టుల కొరకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించేందుకు రెడ్ క్రాస్ విభాగం ఎల్లపుడూ సిద్దంగా ఉందన్నారు. అలాగే యోగ అందించే ప్రయోజనాల గురించి జర్నలిస్టులు ప్రజలలో అవగాహన పెంపొందించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఆయుష్ జిల్లా విభాగ వైద్యాధికారి డా.ఎం.ఎస్.ఆలీ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామ స్థాయి నుండి యోగ శిక్షణా కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా వారం రోజుల పాటు జర్నలిస్టులకు కూడా శిక్షణ పొందడం ముదాహమన్నారు. జర్నలిస్టులు నిత్యం యోగ, ధ్యాన ప్రక్రియలను ఆచరించి మనస్సు, శారీరక ఆరోగ్యం పెంపొందించుకోవాలని ఆయన కోరారు. సమాచారశాఖ డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జర్నలిస్టుల కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను వారం రోజుల పాటు విజయవంతంగా నిర్వహించామని, ఉత్సాహంగా పాల్గొన్న జర్నలిస్టులందరికీ తెలియజేశారు. అలాగే శిక్షణా కార్యక్రమాల నిర్వహించేందుకు అన్ని విధాల సహకారం




అందించినందుకు జిల్లా రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు, శిక్షణా తరగతులు నిర్వహించిన యోగా గురువు రమా పల్లవి కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్ట్ ల కొరకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినందుకు జిల్లా కలెక్టరు, సమాచార శాఖ అధికారులకు, అందుకు వసతులు కల్పించిన రెడ్ క్రాస్, ఆయుష్ విభాగాలకు జర్నలిస్ట్ లు ధన్యవాదాలు తెలియజేశారు. యోగా శిక్షణ పొందిన జర్నలిస్టులకు రెడ్ క్రాస్ ద్వారా యోగా మేట్ లను సంస్థ రాష్ట్ర చైర్మన్ వై.డి.రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారి సి.బాబూరావు, జర్నలిస్ట్ ప్రతినిధులు ఆర్.రాజేష్, ఎస్.శివన్నారాయణ రెడ్డి, ఎ.సూర్యనారాయణ, కె.శ్రీనివాస్, పి.శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికగా 408 అర్జీలు



కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పింఛన్, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 408 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు తగిన పరిష్కారం చూపాలన్నారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యే వివిధ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రాముఖ్యంగాప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ వినతులను(మీకోసం.ఏపీ. జీవోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. నమోదైన అర్జీల స్థితి.. దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనేందుకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్:02 ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 63 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. అచ్చంపేట మండలం అంబడిపూడి గ్రామస్తుడు అయిన పారుపల్లి నరసింహా రావు అను అతను అదే గ్రామానికి చెందినటువంటి చదలవాడ హరికృష్ణ మరియు చదలవాడ రమణ ఇద్దరు అన్నదమ్ములకు పొలం చేసుకొనుట కొరకు కౌలుకు ఇప్పించినట్లు, మరియు 7,24,000/- రూపాయలు ఇప్పించినట్లు, పైన తెలిపిన డబ్బులకు గాను 4,80,000/- లు చెల్లించి ఇంకా2,44,000/- లు ఇవ్వకుండా ఉన్నట్లు,ఇవ్వవలసిన డబ్బులు అడిగితే మేము ఇవ్వము నీకు చేతనైంది చేసుకో అంటూ బూతులు తిడుతున్నట్లు మరియు కాళ్లు విరగగొడతామని బెదిరిస్తున్నందుకు గాను వారిపై కఠిన చర్యలు తీసుకున వలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అర్జీ ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట లంబాడి కాలనీ వద్ద నివాసం ఉంటున్న అనుమర్లపూడి అరుణా దేవి కి ఒక ఆడ, ఒక మగ సంతానం. ఫిర్యాదు భర్త అయిన నరసింహ రావు 2021 వ సంవత్సరం లో కరోనా వల్ల చనిపోయినట్లు, ఫిర్యాదు కూతురు అయిన వైష్ణవి ఆమె స్వశక్తి తో బతుకుతున్నట్లు, ఫిర్యాదు కుమారుడు అయిన నాగ సాయి హేమంత కుమార్ గుప్తా కు అతని స్నేహితులు కొంతమంది యాప్ లోన్ తీయించి భయభ్రాంతులకు గురిచేసి ఊరు వదిలి పెట్టి పోయే విధంగా భయపెట్టినట్లు, ఆ సమయంలో అప్పటి %ూ×% గారు పిలిపించి ధైర్యంతో ఉండు, నువ్వు యాప్ల ద్వారా డబ్బులు తీసుకుని తినలేదు కదా. వాళ్లు వస్తే నా దగ్గరకు తీసుకురావాలని మంచి మాటలతో ధైర్యం చెప్పి ఇంట్లో ఉండమని పంపించినట్లు, సదరు ఆ విషయం జరిగిన కొన్ని రోజులపాటు ధైర్యంగా ఫిర్యాదుతో పాటే ఉండి తదుపరి ఫిర్యాదుకు కూడా చెప్పకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని చిలకలూరిపేట నుండి వెళ్లిపోయినట్లు, కావున ఫిర్యాదు ఆచూకీ తెలియకుండా ఆందోళనతో భయపడుతూ న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

★ పాలపర్తి రామారావు గుంటూరు నందు నివాసం ఉంటున్నట్లు, ది.27.03.2024 వ తేదీన వినుకొండ మండలం నాగులవరం గ్రామానికి చెందినటువంటి దేవరకొండ చిన వెంకటేశ్వర్లు అతని భార్య అయిన నాగేంద్ర తో కలిసి ఫిర్యాదు ఇంటికి వచ్చి మూడు లక్షల రూపాయలు అడిగి తీసుకున్నట్లు, డబ్బులు అప్పుగా తీసుకున్నందుకు గాను వరి కోత మిషన్ కాగితాలు ఇచ్చినట్లు, మధ్య మధ్యలో డబ్బులు అడగగా మిషన్ అమ్మ డబ్బులు ఇస్తాను అని కొద్దిరోజులు, మూడు ఎకరాల పొలం ఉన్నది అది అమ్మి డబ్బులు ఇస్తానని నమ్మ పలికినట్లు, తరువాత కొన్ని రోజులకు వరి కోత మిషన్ అమ్మిన విషయం తెలిసి నాగులారం గ్రామానికి వెళ్లి డబ్బులు అడుగగా చిన్న వెంకటేశ్వర్లు అతని భార్య నాగేంద్రము అతని మేనల్లుడు కలసి తిడుతూ, కొట్టినందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. సాతులూరు గ్రామం నాదెండ్ల మండలం నకు చెందిన షేక్ నాగూర్ బి భర్త ప్రేమ్ కుమార్ తో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు, వారి వివాహం అనంతరం ఒక ఆడ సంతానం కలిగినట్లు, అనంతరం ఫిర్యాదు భర్త నిత్యం మద్యం సేవించి చీటికి మాటికి కొడుతూ, అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నట్లు, నరసరావుపేట కమ్మంపాలెం గ్రామానికి చెందిన వేరే ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకుని ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

# ఐదువేల మందితో ప్రత్యేక విస్తృత స్థాయి యోగ ప్రచారం జరగనున్నది

కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి): జూన్ 7న కాకినాడ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక విస్తృత స్థాయి యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలోని కోర్టు హాల్లో యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5వేల మంది ఉపాధ్యాయులతో నిర్వహించనున్న ప్రత్యేక యోగ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జేసీ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7, శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 3వ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఏడో తేదీ నిర్వహించే యోగా కార్యక్రమం సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. కాకినాడ మెయిన్ రోడ్ 2 వ టౌన్ నుంచి జగన్నాథపురం వంతెన వరకు గల మెయిన్ రోడ్ ఈ నెల ఆరో





తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు ట్రాఫిక్ ను నిలుపుదల చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వాహనదారులు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈనెల 7వ తేదీన సూర్య కళామందిర్ లో 200 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో 300 మందితో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాటు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, డిఆర్ఓ జె.వెంకట్రావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, డీపీవో వీ.రవికుమార్, డీఈఓ పీ.రమేష్, డీఆర్డీఏ పీడి జీ.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి , డిఎస్డీవో శ్రీనివాసరావు, ఆయుష్ డాక్టర్ అలీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో వాసుల కష్టాలు తీర్చేదెవరు ?

**- కాకినాడ - పర్లోపేట - టిడ్కో గృహ వాసులు..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 2 :గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల టిడ్కో గృహాలలో ఉంటున్న ప్రజల కష్టాలు తీర్చే దారి కనుమరుగయింది పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేయకుండా కనీస వసతులు లేకుండా అప్పటి ప్రభుత్వం ప్లాట్లు అప్పగించడం వలన ఈ రోజు త్రాగు నీరు , వాడుకోవడానికి నీరు లేక కొన్ని ప్లాట్లులో నివాసముంటున్న వారు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని అనేకసార్లు అధికారులకు మొరపెట్టినా ఇది ఎన్ సి సి కంపెనీ మున్సిపల్ అధికారుల మధ్య మా సమస్యలు ఊగిసలాడుతూ ఉన్నాయి . బిల్డింగుల మధ్య మట్టి గ్రావెల్ వేయకపోవడం వలన బిల్డింగుల మధ్య చెరువులులా కనపడుతున్నాయి విద్యుత్ మీటర్ల వద్ద సేఫ్టీ గ్రిల్స్ లేవు ట్యాంకులు శుభ్రం చేసుకోవాలంటే నిచ్చెనలు లేవు బాత్ రూం వ్యర్థాలు పోయే మ్యాన్ హెూల్స్ పొంగిపొర్లుతుంటే పట్టించుకునే వారు లేరు 1152 కుటుంబాలు నివాసమున్నచోట సచివాలయం లేదు సచివాలయానికి ఎక్కడకు వెళ్లాలో





తెలియదు నిన్నటి నుండి రేషన్ షాపుల్లో రేషన్ ఇస్తున్నారు ఏ రేషన్ షాపుకు వెళ్ళి నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలి అనేది తెలియదు కుక్కలు దోమలు పందులు పాములు స్వైర విహారం చేస్తున్నాయి పై ఇక్కట్లను తొలగించాలని ఈ రోజు ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో మున్సిపల్ కమిషనర్ కాకినాడ వారిని , కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి వారిని కలసి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది అతి త్వరలో మీ సమస్యలు పరిష్కారం చేయిస్తాం అని టిడ్కో ఎ ఇ గారికి చెప్పడం జరిగింది మున్సిపల్ కమిషనర్ బుధవారం కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సుందరపల్లి గోపాలకృష్ణ కందికట్ల మణిబాబు , గుంటూరు శ్రీనివాసరావు. మైలపల్లి రామకృష్ణ , .మాజేటి రమ్య , బి ధనలక్ష్మి , సరస్వతి మొదలగువారు పాల్గొన్నారు

# జగన్ చేయాల్సింది పశ్చాత్తాప, ప్రాయశ్చిత్త, సంతాప దినాలు

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

**- గత ఏడాది జూన్ 4న ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? - ప్రత్తిపాటి.**

**- తండ్రికి వెన్నుపోటు.. బాబాయ్ కి గొడ్డలిపోటు.. తన కోడికత్తి గాటు..గులకరాయి గీటు.. ఇవే జగన్ రాజకీయాలు - ప్రత్తిపాటి**

**- జగన్ మాజీ ముఖ్యమంత్రిలా కాకుండా మాజీ ఖైదీలానే ఆలోచిస్తున్నాడు : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్:024వ తేదీన జగన్ ఎందుకు వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చాడో చెప్పాలి. తనను, తన పార్టీని దారుణంగా ఓడించి, 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? ప్రజాస్వామ్యంలో ప్రజల్ని గౌరవించని, వారి అభిప్రాయాలు.. ఆలోచనలకు విలువ ఇవ్వని ఏకైక రాజకీయ నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. నిర్మాణాత్మక సూచనలు, వివరణాత్మక చర్యలతో రాష్ట్రాభివృద్ధికి సహకరిద్దాం.. పాలకపక్షానికి మంచి సూచనలు, సలహాలు ఇద్దామనే కనీస ఆలోచన కూడా జగన్ కు లేకపోవడం విచారకరం. వ్యక్తిగత అజెండా... స్వప్రయోజనాలే లక్ష్యంగా జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడానికి పాకులాడుతున్నాడు. కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు కన్నతల్లి.. చెల్లి సంతోషాన్ని జీర్ణించుకోలేని జగన్.. ప్రజల ఆనందాన్ని సహిస్తాడా? జగన్ ఏ విషయంలోనూ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచన చేయడం లేదు.. చర్లపల్లి జైల్లోని మాజీ ఖైదీలానే ఆలోచిస్తున్నాడు. తండ్రికి వెన్నుపోటు.. బాబాయ్ కి గొడ్డలిపోటు.. కోడికత్తి గాటు..గులకరాయి గీటు.. ఇవే జగన్ రాజకీయాలు జగన్ చేయాల్సింది వెన్నుపోటు దినం కాదు... పశ్చాత్తాప..ప్రాయశ్చిత్త... సంతాప దినాలు. తన దుర్మార్గపాలనతో సర్వం కోల్పోయిన ప్రజలకు క్షమాపణ చెబుతూ ఒక ఏడాది ప్రాయశ్చిత్త దినాలు చేయాలి. తన ధనదాహానికి, దోపిడీకి బలైన లక్షల కుటుంబాలకు సంఘీభావంగా మరో ఏడాది పశ్చాత్తాప దినాలు పాటించాలి. తన కల్తీ మద్యానికి, నిర్లక్ష్యపాలనకు అన్యాయంగా బలైనవారి ఆత్మశాంతికోసం ఇంకో సంవత్సరం సంతాప దినాలు చేపట్టాలి. చేసిన తప్పులు,మోసాలు ఒప్పుకొంటూ,



మూడేళ్లపాటు ప్రజల్లో తిరిగి, 2029 ఎన్నికల నాటికి ప్రజలను ప్రాధేయపడితే జగన్ పాపాల్లో కొన్నైనా పరిహారమవుతాయి. కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు. పదవి కోసం తండ్రికి వెన్నుపోటు... ఎన్నికల్లో గెలుపుకోసం బాబాయ్ కి గొడ్డలిపోటు... సానుభూతి కోసం తనకు తాను చేయించుకున్న కోడికత్తి గాటు.. గులకరాయిగీటు ఇవే జగన్ రాజకీయానికి మూలస్తంభాలు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన సదస్సు

కాకినాడ, జూన్ 2 (నిజం ప్రతినిధి):జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలు వల్ల కలిగే అనర్థాలను సూచిస్తూ రూపొందించిన పోస్టర్స్ ను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, విభిన్న ప్రతిభవంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వీవీవీఎస్ లక్ష్మణరావు, ఈగల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నషాముక్త భారత్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 26న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని



జిల్లాలో జూన్ 1 నుంచి 26 వరకు చేపట్టే కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు వాడకం నియంత్రించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం భాగస్వామ్యంతో జిల్లాలో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.